LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,192 | పేజీలు -12 | శుక్రవారం - 07 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

### మోదీ ఒత్తిళ్లకు తలవంచకండి
### ఖాతా నిలిపివేతపై మెటాపై కేజ్రీవాల్ ఫైర్!



మెటా సేవలు పేలవంగా ఉన్నాయన్న కేజ్రీవాల్

మెటా తన సేవలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని హితవు

పౌరుల హక్కులను రక్షించేలా సేవలు ఉండాలని వ్యాఖ్య

### మళ్లీ పెరిగిన బంగారం ధర..
### మూడురోజుల్లో రూ.6,000 పెరుగుదల!



వరుసగా మూడో రోజూ పెరిగిన బంగారం, వెండి ధరలు

ఎంసీఎక్స్‌లో తులం బంగారం రూ.1.49 లక్షలకు చేరిక

### శ్రీవారి భక్తులకు శుభవార్త..
### తిరుపతికి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కొత్త విమానాలు



తిరుపతి సహా 6 నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించనున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్

సెప్టెంబర్ 1 నుంచి కొత్త సర్వీసులు అందుబాటులోకి

శ్రీవారి భక్తులకు ప్రధాన నగరాల నుంచి నేరుగా విమాన ప్రయాణం

హైదరాబాద్, ఢిల్లీ, ముంబై వంటి మెట్రో నగరాలతో పెరగనున్న అనుసంధానం

### కాంగ్రెస్‌లో కలవొద్దు అని వాదించిన మహానుభావుడు జయశంకర్ సార్ : కేటీఆర్



- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 75వ సారి ఆయన ఢిల్లీలో ఉన్నడు
- 13 రోజులకోసారి ఢిల్లీ పోతాడు.. 2,3 రోజులు అక్కడుంటాడు
- ఢిల్లీ వాళ్లను యాచించి.. ఢిల్లీ వాళ్ల ముందు గులాంగిరీ చేసుండు..
- జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నారు

# ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ

## ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

- ★ సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి
- ★ అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం
- ★ డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మిగతా 2 లో



### తెలంగాణ బీజేపీలో 3 జిల్లాల అధ్యక్షుల నియామకం
### ఈటల వర్సెస్ సంజయ్ పోరుకు ముగింపు..

- వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా యు.రమేశ్
- మేడ్చల్ మల్కాజిగిరి (అర్బన్) అధ్యక్షుడిగా డి.గిరివర్ధన్‌రెడ్డి
- కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా సాయి మల్లేశం
- తెలంగాణ బీజేపీలో ఈటల, బండి సంజయ్ మధ్య ఆధిపత్య పోరు

## వీసా నిబంధనలపై సీఎం రేవంత్ విజ్ఞప్తి..
# సానుకూలంగా స్పందించిన అమెరికా

### అమెరికా రాయబారితో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

- అమెరికా రాయబారితో సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ
- హెచ్-1బి వీసా నిబంధనలు సరళం చేయాలని వినతి
- తెలంగాణ విద్యార్థులకు వీసా స్లాట్లు పెంచాలన్న సీఎం
- రాష్ట్రంలో పెట్టుబడులకు అమెరికా కంపెనీలకు ఆహ్వానం
- సీఎం విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన అమెరికా రాయబారి



హైదరాబాద్: హెచ్-1బీ వీసా నిబంధనలను సులభతరం చేయాలని, అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే తెలంగాణ విద్యార్థుల కోసం వీసా స్లాట్ల సంఖ్యను పెంచాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. న్యూఢిల్లీలో అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన మిగతా 2 లో

### డిప్యూటీ సీఎం చొరవతో 307 కిలోమీటర్ల కొత్త రోడ్ల నిర్మాణం
### మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్..



- ★ పిఠాపురం రూపురేఖలు మార్చేస్తున్న డిప్యూటీ సీఎం
- ★ పిఠాపురంలో రూ.200 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేసిన పవన్
- ★ ఇప్పటికే 80 శాతం పనులు పూర్తి.. పలు గ్రామాల్లో తీరిన కష్టాలు

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. దేశంలోనే పిఠాపురాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, పల్లె నుంచి మిగతా 2 లో



### ప్రొ.జయశంకర్‌కు నేతల ఘన నివాళి.. ఆయన సేవలను స్మరించుకున్న రాజకీయ పార్టీలు
### జయశంకర్ జయంతి వేళ రాష్ట్రవ్యాప్తంగా నివాళులు

ఆయన సేవలను కొనియాడిన సీఎం రేవంత్

ఉద్యమానికి దిక్సూచి అన్న కేటీఆర్

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ప్రత్యేక కార్యక్రమం

జయశంకర్ సేవలను గుర్తుచేసిన బండి సంజయ్

సరూర్‌నగర్‌లో తెలంగాణ రక్షణ సేన సభ



### ఎన్నికలకు సిద్ధంకండి..
## ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలు ఉండండి

మంత్రులకు నారా లోకేశ్ సూచన

- స్థానిక ఎన్నికలు అనుకున్న సమయానికే జరుగుతాయన్న నారా లోకేశ్

## పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్..
# ఏపీ ప్రతిపాదన వెనక్కి

### ఈఏసీ నివేదికల ఆధారంగా నిర్ణయం

- పర్యావరణ ప్రతిపాదనను వెనక్కి పంపిన కేంద్రం
- ట్రిబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు
- పొరుగు రాష్ట్రాల ఆందోళనలను గుర్తుచేసిన కేంద్రం
- సీడబ్ల్యూసీ అనుమతులు తప్పనిసరని సూచన
- వివాదాల తర్వాతే కొత్త దరఖాస్తు పంపాలని హితవు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు మిగతా 2 లో



### చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక..
### ఒక్కో కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

- 'నేతన్న సేవలో' పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి రూ.25 వేల సాయం
- చేనేత దినోత్సవం సందర్భంగా చీరాలలో సీఎం చేతుల మీదుగా పథకం ప్రారంభం
- రాష్ట్రవ్యాప్తంగా 71,536 కుటుంబాలకు రూ.179 కోట్ల ప్రయోజనం
- ఉచిత విద్యుత్, 50 ఏళ్లకే పింఛన్లతో పాటు పలు సంక్షేమ పథకాల అమలు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



### మోదీ ఒత్తిళ్లకు తలవంచకండి

## ఖాతా నిలిపివేతపై మెటాపై కేజ్రీవాల్ ఫైర్!

ఢిల్లీ: ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా (వీమ్)పై ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌లో తన సోషల్ మీడియా ఖాతాపై ఆంక్షలు విధించడంపై ఆయన మండిపడ్డారు. తన అకౌంట్‌ను ఎందుకు నిలిపివేశారో తెలుసుకునేందుకు మెటా ఇండియా కార్యాలయాన్ని సంప్రదించినా, ఈమెయిల్స్ పంపినా కేవలం సాధారణ రసీదులు తప్ప ఎటువంటి స్పష్టమైన సమాధానం రావడం లేదని ఆయన ఆరోపించారు. మెటా అందిస్తున్న ఈ అరకొర సేవలు అత్యంత పేలవంగా ఉన్నాయని విమర్శించారు. “ప్రధాని మోదీ ఇచ్చే ఒత్తిళ్లకు మెటా సంస్థ అంతగా తలవంచకూడదు. లేకపోతే భవిష్యత్తులో భారత్‌లో కేవలం ప్రధాని ఒకరి ఖాతాను మాత్రమే నడుపుకోవడానికి అనుమతిస్తారు” అంటూ కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. పౌర హక్కులు, వాక్‌స్వాతంత్ర్యాన్ని రక్షించేలా మెటా తన సేవలను మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. కాగా, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై కేంద్ర ప్రభుత్వ నిఘా పెరిగిన నేపథ్యంలో కేజ్రీవాల్ చేసిన ఈ వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## మళ్లీ పెరిగిన బంగారం ధర.. మూడురోజుల్లో రూ.6,000 పెరుగుదల!

హైదరాబాద్: బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల జోరు కొనసాగుతోంది. వరుసగా మూడో రోజైన గురువారం కూడా ఈ విలువైన లోహాల ధరలు భారీగా పెరిగాయి. అంతర్జాతీయంగా డాలర్ విలువ బలహీనపడటం, అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ తగ్గడం మరియు హర్మూజ్ జలసంధిని పునఃప్రారంభించే అంశంపై సానుకూల సంకేతాలు వెలువడటం వంటి పరిణామాలు పసిడి ధరలకు ఊతమిచ్చాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పన్నులతో కలిపి 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం (24 క్యారెట్లు) ధర రూ. 1.52 లక్షలు పలుకగా, కిలో వెండి ధర రూ.2.31 లక్షలుగా నమోదైంది. ఇండియా బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ గణాంకాల ప్రకారం, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 2,735 పెరిగి రూ.1.48 లక్షలకు చేరింది. అంతర్జాతీయ స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 4,257 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, వెండి ధర 61.83 డాలర్లు వద్ద ఉంది. పశ్చిమాసియాలో ఇరాన్, ఒమన్ దేశాల మధ్య చర్చలు సఫలమై, హర్మూజ్ జలసంధి తిరిగి ప్రారంభం కావచ్చనే అంచనాలతో ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామం కూడా పసిడి మార్కెట్‌కు కలిసొచ్చింది. ప్రస్తుతం మదుపర్లు అంతర్జాతీయ ఆర్థిక గణాంకాలు, కరెన్సీ కదలికలు మరియు భౌగోళిక రాజకీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో అక్టోబర్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 10 గ్రాములకు రూ. 757 పెరిగి సుమారు రూ. 1.49 లక్షల వద్ద ట్రేడ్ అవుతోంది. అదేవిధంగా, సెప్టెంబర్ సిల్వర్ ఫ్యూచర్స్ కిలోకు రూ. 228 లాభపడి దాదాపు రూ. 2.27 లక్షలకు చేరింది. గడిచిన మూడు రోజుల్లోనే తులం బంగారంపై రూ. 6,000కు పైగా, కిలో వెండిపై సుమారు రూ. 11,000 మేర ధరలు పెరగడం గమనార్హం.

## శ్రీవారి భక్తులకు శుభవార్త..

### తిరుపతికి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ కొత్త విమానాలు

తిరుపతి: తెలుగు రాష్ట్రాల విమాన ప్రయాణికులకు, ముఖ్యంగా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు టాటా గ్రూప్‌కు చెందిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఒక తీపి కబురు అందించింది. దేశీయంగా తమ నెట్‌వర్క్‌ను వేగంగా విస్తరిస్తున్న ఈ బడ్జెట్ విమానయాన సంస్థ, తిరుపతి సహా ఆరు కొత్త నగరాలకు విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త సర్వీసులు సెప్టెంబర్ 1 నుంచి ప్రారంభం కానున్నాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో హైదరాబాద్, ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల నుంచి తిరుపతికి నేరుగా విమాన ప్రయాణం మరింత సులభతరం కానుంది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తాజాగా ప్రకటించిన ఆరు గమ్యస్థానాల్లో తిరుపతితో పాటు ఔరంగాబాద్, కోయంబత్తూర్, జామ్‌నగర్, జోధ్‌పూర్, మదురై నగరాలు ఉన్నాయి. ఈ నగరాలను చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబై వంటి కీలకమైన మెట్రో నగరాలతో అనుసంధానించనున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. తక్కువ ఖర్చుతో కూడిన ప్రత్యక్ష విమాన సేవలను అందించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం ఈ విస్తరణ ముఖ్య ఉద్దేశమని పేర్కొంది. ఈ కొత్త కనెక్టివిటీ ద్వారా ముఖ్యమైన వ్యాపార, పారిశ్రామిక, పర్యాటక, సాంస్కృతిక కేంద్రాలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. ఈ తాజా విస్తరణతో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ నెట్‌వర్క్ దేశీయంగా 48 గమ్యస్థానాలకు చేరుకుంటుంది. ఇప్పటికే అంతర్జాతీయంగా 16 దేశాలకు సేవలు అందిస్తున్న ఈ సంస్థ, రోజుకు 500కు పైగా విమానాలను నడుపుతోంది. ప్రస్తుతం ఈ ఎయిర్‌లైన్స్ వద్ద 100కు పైగా విమానాలు అందుబాటులో ఉన్నాయి. భారత్‌లో అత్యంత రద్దీగా ఉండే పుణ్యక్షేత్రాల్లో తిరుపతి ఒకటి. లక్షలాది మంది భక్తులు శ్రీవారి దర్శనం కోసం వివిధ మార్గాల ద్వారా ఇక్కడికి చేరుకుంటారు. ముఖ్యంగా హైదరాబాద్, ఢిల్లీ, ముంబై వంటి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఈ కొత్త విమాన సర్వీసులు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. నేరుగా విమాన సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణ సమయం గణనీయంగా ఆదా అవుతుంది. తద్వారా భక్తులు తమ ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకోవడానికి వీలవుతుంది.

## తెలంగాణ బీజేపీలో 3 జిల్లాల అధ్యక్షుల నియామకం

### ఈటల వర్సెస్ సంజయ్ పోరుకు ముగింపు..

సుదీర్ఘ చర్చల అనంతరం కుదిరిన సయోధ్య

హైదరాబాద్: బీజేపీకి సంబంధించి సంస్థాగతంగా మూడు జిల్లాలకు అధ్యక్షులను రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు నియమించారు. వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా యు.రమేశ్, మేడ్చల్ మల్కాజిగిరి (అర్బన్) అధ్యక్షుడిగా డి.గిరివర్ధన్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా సాయి మల్లేశం నియమితులయ్యారు. బుధవారం ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎన్.గౌతంరావు ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో పార్టీపరంగా సంస్థాగత జిల్లాలు 38 కాగా...గతంలోనే 36 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించారు. అయితే తనను సంప్రదించకుండానే వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖరరెడ్డిని నియమించడాన్ని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యతిరేకించారు. దీంతో కొన్ని రోజులకు ఆ జిల్లా అధ్యక్షుడిని తప్పించారు. అదేవిధంగా సుదీర్ఘ కాలంపాటు కేంద్రమంత్రి బండి సంజయ్--మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ల మధ్య వైషమ్యాలు కొనసాగడంతో వారికి సంబంధించిన రెండుజిల్లాల్లో అధ్యక్షుల నియా మకం ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వచ్చింది. ఇటీవల హైదరాబాద్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్ నివాసంలో రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి సమక్షంలో సంజయ్--రాజేందర్‌ల మధ్య సయోధ్య కుదిరింది. తాజాగా బుధవారం ఢిల్లీలో లక్ష్మణ్‌తో సంజయ్, రాజేందర్, విశ్వేశ్వర్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ఈ మూడుజిల్లాల అధ్యక్షుల నియామకం విషయంలో ఏకాభిప్రాయం కుదరడంతో ఈ మేరకు ప్రకటన వెలువడినట్టుగా పార్టీ వర్గాల సమాచారం.

## రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా ‘జై తెలంగాణ’ అనలేదు: హరీశ్ రావు

హైదరాబాద్: సిద్దిపేటలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సిద్దిపేట ప్రాంతంతో జయశంకర్ కు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తుచేసుకున్న ఆయన... కేసీఆర్ పోరాటం, జయశంకర్ సార్ ఆరాటం వల్లే తెలంగాణ కల సాకారమైందని వ్యాఖ్యానించారు. నాడు ఉద్యమంలో ఏనాడూ పాల్గొనని వ్యక్తి ఈరోజు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని... రేవంత్ ఒక్కసారి కూడా ‘జై తెలంగాణ’ అని అనలేదని విమర్శించారు. గోదావరి నదీ జలాల హక్కుల పరిరక్షణలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని హరీశ్ రావు ఆరోపించారు. కేసీఆర్ హయాంలో 380 టీఎంసీల నీటిని హక్కుగా సాధిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఒక్క ప్రాజెక్టుకూ అనుమతి తీసుకురాకపోగా సాధించుకున్న అనుమతులను కూడా రద్దు చేసేలా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండా రూపొందుతోందని మండిపడ్డారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టులను పునఃసమీక్షించి రద్దు చేయాలనే అంశం అజెండాలోకి రావడం దుర్మార్గమన్నారు. ఏపీ నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుతో పాటు సమ్మక్క-సారక్క ప్రాజెక్టు 47 టీఎంసీల క్లియరెన్స్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఏపీ సర్కార్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి జీఆర్ఎంబీ అజెండాను మార్పించాలని, లేని పక్షంలో ఆ సమావేశాన్ని తక్షణమే బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

### కాంగ్రెస్‌లో కలవొద్దు అని వాదించిన మహానుభావుడు జయశంకర్ సార్ : కేటీఆర్

జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నారు

హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 75వ సారి ఇవాళ ఆయన ఢిల్లీలో ఉన్నడు. ముఖ్యమంత్రి అయి 32 నెలలు కూడా కాలేదు.. రేపటితోనో, ఎల్లుండితోనో అవుతాయి. కానీ 13 రోజులకోసారి ఢిల్లీ పోతాడు.. 2,3 రోజులు అక్కడుంటాడు. దేహీ దేహీ అని ఈ రోజు అక్కడ యాచిస్తున్నాడు. మరి యాచిస్తున్నాడో..? వాళ్లకు ఇచ్చొస్తున్నాడో.. కానీ మొత్తానికి ఢిల్లీ వాళ్లను యాచించి.. ఢిల్లీ వాళ్ల ముందు గులాంగిరీ చేసుండు.. అందుకే జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నరని అన్నారు. ఎన్నటికైనా స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష. తెలంగాణ కోసం ఒక స్వీయ రాజకీయ అస్తిత్వ పతకా ఉండాలే. ఎన్నటికైనా తెలంగాణ కోసం ఎలాంటి రాజీ లేకుండా ఎవరితో కాంప్రమైజ్ కాకుండా గొంతు విప్పితే ఒక సింహం లాగా గర్జించే విధంగా కేసీఆర్ తీరుగా గొంతు ఉండాలే.. అందుకే కాంగ్రెస్‌లో కలవొద్దు అని గట్టిగా వాదించిన నాయకుడు, మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.

## డిప్యూటీ సీఎం చొరవతో 307 కిలోమీటర్ల కొత్త రోడ్ల నిర్మాణం

మొదటి పేజి తరువాయి

ఇచ్చిన మాటకు కట్టుబడి, పల్లె నుంచి పట్టణం వరకు రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఏకంగా రూ.200 కోట్ల అంచనా వ్యయంతో రహదారుల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సాస్కీ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 307 కిలోమీటర్ల కొత్త రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఇప్పటికే రూ.100 కోట్ల వ్యయంతో 152 కిలోమీటర్ల మేర 611 రోడ్ల నిర్మాణం పూర్తి కాగా, మరో 70 రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి. దీంతో నియోజకవర్గంలో దాదాపు 80 శాతం కొత్త రోడ్ల నిర్మాణం పూర్తయినట్లయింది. ఈ పనులతో గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజల ప్రయాణ కష్టాలు తొలగిపోయి రోడ్లన్నీ కళకళలాడుతున్నాయి.

ఏళ్లనాటి సమస్యలకు పరిష్కారం

ఉప్పాడ తీరంలో అలల కోతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న మాయాపట్నం మత్స్యకారుల కోసం సుబ్బంపేట సమీపంలో ఏర్పాటు చేసిన కొత్త మాయాపట్నం పునరావాస కాలనీలో మౌలిక వసతుల కల్పనపై పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవ చూపారు. రూ.1.52 కోట్లతో 1.5 కి.మీ. సీసీ రోడ్లు, 2.8 కిలోమీటర్ల డ్రైనేజీ వ్యవస్థను నిర్మించారు. అలాగే, కొత్తసూరాడపేట కాలనీకి రూ.93 లక్షలతో 1.6 కి.మీ. సిమెంట్ రోడ్డు వేసి, ప్రధాన రహదారికి అనుసంధానం చేశారు. డిప్యూటీ సీఎం కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం.. తుపాన్లకు దెబ్బతిన్న యు.కొత్తపల్లి మండలంలోని అమరవిల్లి, రామన్నపాలెం బీచ్ రోడ్డును రూ.88 లక్షలతో పునర్నిర్మించారు. అభివృద్ధికి దూరంగా ఉన్న ఎస్ఈజెడ్ పరిధిలోని ముమ్మడివారిపాడు గ్రామానికి రూ.79.70 లక్షలతో శాశ్వత రహదారి సౌకర్యం కల్పించారు. కొత్తపల్లి గ్రామ ప్రజల చిరకాల వాంఛ అయిన శ్మశాన వాటికకు వెళ్లే మార్గాన్ని రూ.26.30 లక్షలతో నిర్మించి, 4 వేల మంది ప్రజల ఇబ్బందులను తొలగించారు. గత ఏడేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన కొండెవరం గ్రామ పంచాయతీ పరిధిలోని పిఠాపురం-ఉప్పాడ ఆర్అండ్‌బీ రోడ్డును రూ.1.22 కోట్ల ఉపాధి నిధులతో పవన్ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించారు. ఈ రహదారి నిర్మాణంతో విద్యార్థులు, రైతులు, వ్యాపారులతో పాటు సుమారు 8 వేల మంది ప్రజల ప్రయాణ కష్టాలు తీరాయి.

## పోలవరం-బనకచర్లకు కేంద్రం బ్రేక్.. ఏపీ ప్రతిపాదన వెనక్కి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ అనుమతుల ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని కేంద్ర పర్యావరణ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ లిఖితపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కేంద్ర పర్యావరణ శాఖలోని ఎన్విరాన్‌మెంట్ అసెస్‌మెంట్ కమిటీ (ఈఏసీ) నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 1980 గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన, నీటి వినియోగ ప్రతిపాదనలు విరుద్ధంగా ఉన్నాయనే అభ్యంతరాలు వచ్చినట్లు వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రయోజనాలపై ప్రభావం పడే అవకాశం ఉందనే అంశాన్ని కూడా ఈఏసీ పరిగణనలోకి తీసుకుంది. ప్రాజెక్టుకు ముందు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ద్వారా వరద జలాల లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయించాలని కేంద్రం సూచించింది. అంతర్రాష్ట్ర వివాదాలు పరిష్కరించిన తర్వాతే పర్యావరణ అనుమతుల కోసం మళ్లీ దరఖాస్తు చేయాలని స్పష్టం చేసింది. రూ.81,900 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద జలాలను రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సుమారు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. అయితే కేంద్రం తొలి దశలోనే ప్రతిపాదనను వెనక్కి పంపడంతో ప్రాజెక్టు ముందడుగు తాత్కాలికంగా నిలిచిపోయింది.

## చేనేతలకు సీఎం చంద్రబాబు కానుక..

### ఒక్కో కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో ‘నేతన్న సేవలో’ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది. ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది. చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.

ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1:35 గంటలకు జాంద్రపేటలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌లో నేతన్నలతో ముఖాముఖి నిర్వహిస్తారు. సాయంత్రం 4:10 గంటలకు కొత్తపేటలో టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశంలో పాల్గొని, తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

## వీసా నిబంధనలపై సీఎం రేవంత్ విజ్ఞప్తి.. సానుకూలంగా స్పందించిన అమెరికా

హైదరాబాద్: హెచ్-1బీ వీసా నిబంధనలను సులభతరం చేయాలని, అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే తెలంగాణ విద్యార్థుల కోసం వీసా స్లాట్ల సంఖ్యను పెంచాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. న్యూఢిల్లీలో అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి ఏటా అమెరికాలో ఉన్నత విద్య కోసం వెళ్లే తెలంగాణ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నందున, వారికి సకాలంలో వీసా అపాయింట్‌మెంట్లు లభించేలా దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అక్కడ చదువుకుంటున్న విద్యార్థుల భద్రత, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అలాగే, హెచ్-1బీ నిబంధనల్లో ఏవైనా మార్పులు చేపట్టేటప్పుడు ఆ సమాచారాన్ని ముందుగా తెలియజేయాలని, తద్వారా అమెరికాలో పనిచేస్తున్న తెలంగాణ నిపుణుల ప్రయోజనాలను కాపాడవచ్చని ఆయన సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో వివరించారు. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), లైఫ్ సైన్సెస్, ఫార్మా, స్టార్టప్‌ల వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా కంపెనీలను ఆయన ఆహ్వానించారు. హైదరాబాద్‌లో తమ అంతర్జాతీయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు తెలంగాణలోని విద్యాసంస్థలతో కలిసి సంయుక్తంగా పరిశోధన, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా ప్రోత్సహించాలని విన్నవించారు. సుమారు అరగంటకు పైగా సాగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులపై రాయబారి సెర్గియో గోర్ సానుకూలంగా స్పందించారు. అమెరికాలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న భారతీయ భాషల్లో తెలుగు ఒకటిగా ఉందని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

## ఎన్నికలకు సిద్ధంకండి..

### ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలు ఉండండి

అమరావతి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తాల్సిన ప్రజా సమస్యలపై తన సహచర మంత్రులకు నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. స్థానిక పోరు అనుకున్న సమయానికే జరుగుతుందని స్పష్టం చేసిన లోకేశ్, కూటమి అభ్యర్థుల భారీ విజయానికి పక్కా ప్రణాళికతో క్షేత్రస్థాయికి వెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా నాయకులు ప్రతి ఇంటి వద్ద కనీసం 3 నిమిషాలైనా గడిపి, వైసీపీ ప్రభుత్వ విధ్వంసాన్ని, కూటమి ప్రభుత్వం తెచ్చిన సంక్షేమాన్ని క్షుణ్ణంగా వివరించాలని స్పష్టం చేశారు. ఈ ఉదయం మంత్రులతో నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు సూచించారు. ఇదే సమావేశంలో అసెంబ్లీ వ్యూహంపైనా చర్చించారు. రాష్ట్రంలో ఉన్న ఎల్-నినో పరిస్థితులపై అసెంబ్లీ వేదికగా ప్రజలకు స్పష్టత ఇవ్వాలని సూచించారు. జలాశయాల్లోకి నీరు చేరుతుండటం కొంత ఊరటనిచ్చినప్పటికీ... ప్రభుత్వం వైపు నుంచి తొలి ప్రాధాన్యత తాగునీటి సరఫరాకే ఇవ్వాలని, ఆ తర్వాత పశుగ్రాస కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి శాసనసభను సరైన వేదికగా మలుచుకోవాలని మంత్రులకు పిలుపునిచ్చారు.

# ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ

మొదటి పేజి తరువాయి

ఆగస్టు 15న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనుంది. సంగారెడ్డి వేదికగా జరగనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పంపిణీని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం వివరాలను నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి ఇప్పటికే ఆమోదించారని ఆయన తెలిపారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖల సమన్వయంతో రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు) ఈ పంపిణీని పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుల తుది జాబితాలను సిద్ధం చేసి, పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నూతనంగా రూపకల్పన చేసిన ఈ రేషన్ కార్డులు లామినేషన్‌తో డెబిట్ కార్డు తరహాలో సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్డుల్లా కాకుండా, వీటిపై కుటుంబ సభ్యుల ఫొటోలు, పేర్లకు బదులుగా ఒక విశిష్ట సంఖ్య, బార్‌కోడ్ మాత్రమే ఉంటాయి. ఈ బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. నూతనంగా అర్హత పొందిన కుటుంబాలకు సంపూర్ణ ఆహార భద్రత కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.

## ప్రొ.జయశంకర్‌కు నేతల ఘన నివాళి.. ఆయన సేవలను స్మరించుకున్న రాజకీయ పార్టీలు

హైదరాబాద్: తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా నివాళి కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు, అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ కోసం జయశంకర్ జీవితాంతం నిరంతరం శ్రమించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలు ఆయన సేవలను ఎప్పటికీ మరువరని చెప్పారు. ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో దేశం ముందు ఉంచి, ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలిపారని కొనియాడారు. ఆయన చూపిన మార్గం, ఉద్యమానికి అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాల సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా జయశంకర్‌కు ఘన నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ఆయన జీవిత లక్ష్యమని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్‌కు జయశంకర్ గురువుతో సమానమని చెప్పారు. తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో విస్తరింపజేసి ఉద్యమానికి బలమైన దిశ చూపిన మహనీయుడిగా అభివర్ణించారు. ఆయన సేవలకు గుర్తింపుగా భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ కళాశాలకు జయశంకర్ పేరు పెట్టామని గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి నివాళులర్పించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూడా జయశంకర్‌ను స్మరించారు. తెలంగాణ కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. మరోవైపు కవిత నాయకత్వంలోని తెలంగాణ రక్షణ సేన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తోంది. జయశంకర్‌కు నివాళి అర్పించడంతో పాటు సామాజిక న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేయనుంది.

## ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు రాబోతున్నాయా.. ఎప్పటి నుంచి.. ఆర్బీఐ గవర్నర్ ఏం చెప్పారంటే

ఢిల్లీ: దేశంలోకి ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు రాబోతున్నాయనే ప్రచారం ఎప్పటినుంచో జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇందుకు సిద్ధమవుతోంది. ప్లాస్టిక్ లేదా పాలిమర్‌తో తయారైన నోట్లను ప్రవేశపెట్టాలని ఆర్బీఐ ప్రయత్నిస్తోంది. ఈ అంశంపై తాజాగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కూడా స్పందించారు. ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లను తీసుకొచ్చేందుకు ఆర్బీఐ ప్రయత్నిస్తోందన్నారు. ఈ నోట్లు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. వచ్చే ఏప్రిల్-మే లోపు వీటిని విడుదల చేస్తామని, ఆ తర్వాత నుంచి మార్కెట్లో పూర్తిస్థాయిలో చెలామణిలో ఉంటాయన్నారు. ఇవి పూర్తి ప్లాస్టిక్ నోట్లు కాదు. పాలిమర్ నోట్లు. ప్లాస్టిక్‌లాగా ఉండే ఒక సింథటిక్ మెటీరియల్‌తో వీటిని తయారు చేస్తారు. దృఢత్వంతోపాటు, ఫ్లెక్సిబుల్‌గా ఉండే ప్లాస్టిక్ ఫిలింపై కరెన్సీని ముద్రిస్తారు. ఇవి ప్రస్తుతం మార్కెట్లో ఉన్న కాటన్ ఫైబర్ పేపర్‌తో పోలిస్తే చాలా ఎక్కువ కాలం మన్నికతో ఉంటాయి. అంత త్వరగా చిరగడం, పాడైపోవడం వంటివి జరగవు. కరెన్సీ నోట్లు ఎక్కువ కాలం స్థిరంగా, మార్కెట్లో అందుబాటులో ఉండే లక్ష్యంతో ప్రభుత్వం ప్లాస్టిక్ కరెన్సీ నోట్లవైపు మొగ్గు చూపుతోంది. పైగా వీటి తయారీ ఖర్చు చాలా తక్కువ. వృథా కూడా తగ్గుతుంది. ఎక్కువ కాలం మన్నికతో ఉంటాయి. ఈ ప్లాస్టిక్ నోట్లు దాదాపు 30 ఏళ్లపాటు మన్నిక సామర్థ్యం కలిగి ఉంటాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. ముఖ్యంగా చిన్న నోట్లకు ఇవి ఎంతో ఉపయోగకరం అన్నారు. రూ.10, రూ.20, రూ.100 నోట్లను ఇలా తయారు చేస్తామని వెల్లడించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద రూ.10, రూ.20 నోట్లను వంద కోట్ల వరకు తయారు చేయాలని నిర్ణయించారు. ముందుగా ప్రయోగాత్మకంగా ఈ నోట్లను విడుదల చేస్తారు. మార్కెట్లో వినియోగదారులు, ప్రజల నుంచి వచ్చిన స్పందన ఆధారంగా వీటిలో మార్పులు చేసి, భారీ స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తారు.

## లైంగిక దాడి కేసు.. తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు

ఢిల్లీ: లైంగిక దాడి కేసులో దోషిగా తేలిన తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్ (ఖుతీబఅ ఎవయిజుఖ్శ్రీ)కు పదేళ్ల జైలు శిక్ష పడింది. దీంతో పాటు న్యాయస్థానం రూ.10 లక్షల జరిమానా విధించింది. అతడు నాలుగు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. 2013లో జూనియర్ సహోద్యోగినిపై లైంగికదాడి చేసిన కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు గోవా బెంచ్.. తాజాగా శిక్ష ఖరారు చేసింది. గతంలో ట్రయల్ కోర్టు ఈయనను నిర్దోషిగా ప్రకటించగా.. ఆ తీర్పును హైకోర్టు రద్దు చేసిన విషయం తెలిసిందే. 2013లో గోవాలో జరిగిన థింక్ ఫెస్ట్ ఈవెంట్‌లో పాల్గొన్న సమయంలో హోటల్ ఎలివేటర్‌లో తేజ్‌పాల్ తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలు ఆరోపించారు. దీంతో అదే ఏడాది నవంబరులో అతడిని అరెస్టు చేయగా.. ఆ తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. ఈ కేసుపై 2017లో మాపులా ట్రయల్ కోర్టులో విచారణ ప్రారంభం కాగా.. తేజ్‌పాల్‌ను నిర్దోషిగా తేలుస్తూ 2021లో న్యాయస్థానం తీర్పు వెలువరించింది. దానిని గోవా ప్రభుత్వం హైకోర్టులో సవాలు చేసింది. ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదలను వినిపించారు. తీర్పు అనంతరం ఆయన మాట్లాడుతూ.. “తేజ్‌పాల్‌ను తక్షణమే అరెస్టు చేయాలి. బాధితురాలికి తండ్రి వయసులో ఉన్న అతడు ఈ నేరానికి పాల్పడ్డాడు. బాధితురాలి నిరాకరణను పట్టించుకోలేదు. ఒక అమ్మాయి వద్దంటే.. దాని అర్థం వద్దనే. దీనిపై ఈ కోర్టు సమాజానికి గట్టి సందేశం ఇవ్వాలి” అని మెహతా పేర్కొన్నారు.

తల్లిని హింసిస్తే.. ఇల్లు వదిలి పోవాల్సిందే

మరోవైపు, ఈ కేసులో తానే బాధితుడినని, కనికరం చూపించాలని ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ అయిన తేజ్‌పాల్ విచారణ సందర్భంగా కోర్టును కోరాడు. “ఇప్పుడు నా వయసు 62. నేనొక బాధితుడిని. నాకు భార్య ఉంది. ఇంతకుమించి నేను చెప్పడానికి ఏమీ లేదు. మేం అప్పీల్ చేసుకోవడానికి అవకాశం ఉంది. దయచేసి నాపై కనికరం చూపండి. వాస్తవాలన్నీ రికార్డు చేసే ఉన్నాయి” అని అభ్యర్థించాడు. అయితే, ఆయన వాదనను న్యాయస్థానం తోసిపుచ్చింది.

### హైదరాబాద్ వాసులకు చల్లని కబురు..

## శనివారం వరకు వర్షాలు



హైదరాబాద్: హైదరాబాద్‌వాసులకు భారత వాతావరణ శాఖ ఊరటనిచ్చే వార్త అందించింది. శనివారం వరకు హైదరాబాద్ సహా పరిసర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలుల వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వర్షాలతో నగరంలో ప్రస్తుతం నెలకొన్న వర్షపాతం లోటు తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు హైదరాబాద్‌లో సాధారణంగా 313.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కానీ, కేవలం 277.3 మి.మీ. మేర మాత్రమే కురిసింది. దీనివల్ల సుమారు 12 శాతం వర్షపాతం లోటు ఏర్పడింది. రాబోయే వర్షాలతో ఈ లోటు భర్తీ కావడంతో పాటు, రాష్ట్రంలోని జలాశయాల నీటి మట్టాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటీ గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం దాదాపు సాధారణ స్థితిలోనే ఉంది. రాష్ట్రంలో సాధారణ వర్షపాతం 402.1 మి.మీ. కాగా, ఇప్పటివరకు 379 మి.మీ. నమోదైంది. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 581 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 442.6 మి.మీ. మాత్రమే. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లోనూ సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిశాయి. రానున్న రోజుల్లో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన తాజా బులెటిన్‌లో పేర్కొంది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయవచ్చని అధికారులు అంచనా వేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: అలకమర్రి రాంరెడ్డి



# తెలంగాణ భావజాలానికి మార్గదర్శి ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి




ఖమ్మం జిల్లా, కారేపల్లి ( సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 6: సింగరేణి మండల పరిధిలోని రావొజీతండా గ్రామపంచాయతీ కార్యాలయంలో మహోన్నత విద్యావేత్త, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతను శాస్త్రీయ ఆధారాలతో దేశవ్యాప్తంగా చాటి చెప్పి, తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపిన మహనీయుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలన్న ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ మహనీయుల ఆశయాలను కొనసాగించాలని కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. బాలు, పంచాయతీ కార్యదర్శి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ టీచర్, పాఠశాల విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

# ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం అందిస్తున్నాం...

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

దేశంలోనే రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామంలో మూడు నెలల ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి




కూసుమంచి, ఆగస్టు 06: లోకల్ గైడ్:రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి లబ్ధిదారునికి ప్రతి నెల 6 కిలోల చొప్పున ఉచిత సన్నబియ్యం అందిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.గురువారం కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామం చౌక ధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి రేషన్ కార్డుదారులకు మూడు నెలల ఉచిత సన్నబియ్యాన్ని మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు భద్రత, భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మన ప్రభుత్వం ప్రతి వ్యక్తికి ప్రతినెల 6 కేజీల సన్నబియాన్ని అందిస్తుందని తెలిపారు. దేశంలో రేషన్ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని ప్రజలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని అన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని చాలా మంది వినియోగించకుండా అమ్మేయడం లేదా రీసైక్లింగ్ పేరుతో అక్రమాలకు గురికావడం వల్ల ప్రభుత్వ ధనం వృథా అయ్యేదని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం నాణ్యంగా ఉండటంతో ప్రజలు స్వయంగా వినియోగిస్తున్నారని, ఒక్క గింజ తక్కువ వచ్చినా డీలర్లను ప్రశ్నించే స్థాయికి ప్రజల్లో చైతన్యం వచ్చిందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు మెరుగైన ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి చెప్పారు.లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎంతో బాగుందని, గతంలో రేషన్ బియ్యాన్ని విక్రయించేవాళ్లమని, ఇప్పుడు మాత్రం కుటుంబ సభ్యులే వినియోగిస్తున్నామని, ఉచిత సన్నబియ్యం వల్ల తమ కుటుంబా లకు ఎంతో మేలు జరుగుతోందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, రేషన్ షాప్ డీలర్ వై. సైది రెడ్డి, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ గారికి విద్యుత్ శాఖ నివాళులు



. . ఖమ్మం ఆగస్టు 6, లోకల్ గైడ్ తెలంగాణ సిద్ధాంతకర్త, నిధులు, నీళ్లు ,నియామకాలు అనే నినాదంతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి ,తెలంగాణ ఉద్యమానికి పునాదులు వేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారికి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇ శ్రీనివాసచారి, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు నివాళులు అర్పించినారు, ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరు లను జ్ఞాపకం చేసుకుని ,తెలంగాణ సాధించిన దానిని ముందుకు తీసుకెళ్లాలని అన్ని రంగాలలో ముఖ్యముగా విద్యుత్ శాఖలో ప్రగతి సాధిస్తున్నామని ,ఇంకా ఎంతో సాధించవలసి ఉందని అందుకే ఉద్యోగులంతా శక్తి వంచన లేకుండా పనిచేయాలని, ఖమ్మం జిల్లా వినియోగదారులు తమ సహకారాన్ని అందజేయాలని ఈ సందర్భంగా ఎస్సీ గారు తెలియపరిచినారు . ఈ కార్యక్రమంలో, డిఈ ,టెక్నికల్ కిరణ్ కుమార్, డి ఈ, వై రా వై. రమేష్, ఏ.వో .మురళి, ఎ ఓ , రెవిన్యూ,శ్రీధర్, ,ఏడీఏ లు నాగమల్లేశ్వరరావు, ఖాదర్ బాబా, మరియు సీతారాం గోపాల్, ప్రసాద్, కిరీటా చారి, రమేష్,మహిళా ఉద్యోగులు రజిని, మానస, తదితరులు పాల్గొన్నారు.

# అనాథలైన చిన్నారులకు కాంగ్రెస్ అండ

బాధిత కుటుంబానికి 100 కిలోల బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఆగస్టు 6: రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు చిన్నారుల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు దుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మేకల తండా గ్రామాన్ని సందర్శించి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆంగోత్ రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.తండ్రిని కోల్పోయిన ఇద్దరు చిన్నారుల పరిస్థితిని చూసి చలించిన తిరుమలరావు, కుటుంబానికి వెంటనే 100 కిలోల బియ్యాన్ని అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, వారి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రతి సహాయ సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఇలాంటి బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారుదుబ్బ తండా సర్పంచ్ ఆంగోత్ మత్రు, ఉప సర్పంచ్ భూక్యా నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్, చెరుకూరి రామారావు, భూక్యా కబీర్, గుగులోత్ రవీందర్, బానోత్ హతియా, గుగులోత్ కిషన్, భూక్యా ఉమామహేష్, మాలోత్ దస్రు, బానోత్ శంకర్, భూక్యా గణేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక ఆచార్య జయశంకర్

గేట్ కారేపల్లిలో ఘనంగా జయంతి వేడుకలు...

ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 6: తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా, ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తూ, తెలంగాణ సాధనలో ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన మహోన్నత వ్యక్తి ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాంతం అంకితభావంతో పోరాడిన ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం, తెలంగాణ సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి అనూష, భానోత్ కల్పనా, భూక్యా రమేష్, మూడు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి వెంకటేశ్వర్లు, జక్కుల కుమార్, చెరుకూరి రామారావు, సాయిన్ని సైదయ్య, గుడిపూడి రామారావు, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సిరికొండలో ఘనంగా ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

## నవజాత శిశువులకు అన్నప్రాసన చేసిన కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 6:శిశువు జన్మించిన మొదటి గంటలోనే ఇచ్చే జున్ను పాలు బిడ్డకు వేసే తొలి సహజసిద్ధమైన టీకా వంటిదని, ప్రతి ఒక్కరూ తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. గురువారం ఆదిలాబాదు గ్రామీణ మండలం సిరికొండ గ్రామంలో నిర్వహించిన 'ప్రపంచ తల్లి పాల వారోత్సవాల' ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నవజాత శిశువుకు తల్లి పాలే శ్రేష్ఠమైన ఆహారమని, ప్రసవమైన మొదటి గంటలోనే బిడ్డకు జున్ను పాలు తాగించడం వల్ల వారికి అవసరమైన రోగనిరోధక శక్తి లభిస్తుందన్నారు. మొదటి ఆరు నెలల పాటు శిశువుకు నీళ్లతో సహా ఎలాంటి ఇతర ఆహారం గానీ, డబ్బా పాలు గానీ ఇవ్వకూడదని, కేవలం తల్లి పాలను మాత్రమే అందించాలని సూచించారు. తల్లి పాలలో బిడ్డ శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయని తెలిపారు. తల్లి పాలు తాగడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి భవిష్యత్తులో వ్యాధుల బారిన పడకుండా ఉంటారన్నారు. పాలు ఇచ్చే తల్లులకు కూడా రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ల ముప్పు తగ్గుతుందని పేర్కొన్నారు. శిశువుకు సరిగా పాలు అందించడానికి తల్లి బిడ్డను సరైన విధానంలో పట్టుకోవడం కీలకమని, బిడ్డ నోరు చనుమొన నల్లటి భాగాన్ని పూర్తిగా ఆవరించేలా చూసుకోవాలని సూచించారు. బిడ్డకు పాలు ఇచ్చే విషయంలో కుటుంబ సభ్యులు తల్లికి సంపూర్ణ సహకారం అందిస్తూ, ఆమెకు తగినంత విశ్రాంతి, సమతుల పోషకాహారం లభించేలా చూడాలని కోరారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించి, అంగన్వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లను సందర్శించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన పలువురు చిన్న పిల్లలకు కలెక్టర్ చేతుల మీదుగా అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, గ్రామ సర్పంచ్ మాధవి కిషన్, ఆదిలాబాదు గ్రామీణ మండల తహసీల్దార్ గోవింద్, సీడీపీఓ సౌందర్య, వైద్యాధికారిణి డాక్టర్ ఆశాకిరణ్, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ మన తెలంగాణ కోసం అహర్నిశలు స్వప్నించి తన అంతిమ శ్వాస వరకు తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో అహరహం కృషి చేసినటువంటి మహాత్ముడు విద్యావేత్త తెలంగాణ దర్శనికుడు అయినటువంటి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలు తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో పోచంపల్లి రమణారావు సారధ్యంలో నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక వేదిక పక్షాన రమణారావు మాట్లాడుతూ జయశంకర్ సార్ చేసిన త్యాగం మరువలేనిదని వారి చరిత్ర తెలంగాణలో ఉన్న ప్రతి యువత కచ్చితంగా తెలుసుకోవాలని వారు మార్గంలో నడవడం మనందరికి కర్తవ్యం అని ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమం నుండి మొదలు పెడితే ముల్కీ ఉద్యమాలు నుండి మొదలు పెడితే మళ్లీ దశ తెలంగాణ పోరాటం వరకు కూడా నిస్వార్ధంగా మన స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం పనిచేసినటువంటి త్యాగజీవి ప్రొఫెసర్ జయశంకర్ ని కొనయాడారు. వారి ఆశయ సాధన అయినటువంటి తెలంగాణ నీళ్లు నిధులు నియామకాలు మన రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అయినా కూడా ఇంకా మనకి పూర్తిగా దక్కకపోవడం బాధాకరం. మరి ముఖ్యంగా ఈ మధ్యలో మళ్లీ సీమాంధ్ర పెత్తందారులు వారి రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ప్రభుత్వ పదవులు తీసుకుని తెలంగాణ అస్తిత్వాన్ని నాశనం చేసే పరిస్థితిలో ఏర్పడుతున్నాయి దీనిపట్ల తెలంగాణ సమాజం మొత్తం నిరంతరం మేల్కొని ఉండాలి అని తెలంగాణకి సంబంధించినటువంటి భూమి పుత్రులకే తెలంగాణ రాష్ట్ర ఫలాలు దక్కాలి అని పోచంపల్లి రమణ రావు నొక్కి వక్కాణించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుడు శ్రీదేవులపల్లి రంగారావు,, దేవులపల్లి అశోక్ కుమార్ , కాకరపట్ల రామారావు, పసునూరి సురేష్ కుమార్, గుండమ్మ రాజు ప్రకాష్ గారు పాల్గొన్నారు

# ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం...

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ

భూ సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతి రైతుకు పట్టాదారు పాస్‌బుక్ అందిస్తాం

కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



కూసుమంచి, ఆగస్టు 06: లోకల్ గైడ్:ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.రాజుపేట బజార్ గ్రామం వద్ద ఈశ్వర మాదారం నుండి భద్రు తండా వరకు రూ.1.76 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఈశ్వరమాదారం-భద్రు తండా రోడ్డు నుండి తాళ్లగడ్డ తండా వరకు రూ.50 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం చౌటుపల్లి గ్రామంలో రూ.3.20 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి పనులకు, లింగారం తండాలో రూ.1.28 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి లింగారం తండా వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో చౌటుపల్లి గ్రామాన్ని దత్తత తీసుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా అవకాశం లభించిన అనంతరం గ్రామంలో మిగిలిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లింగారం తండాలో రూ.5.45 కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. లింగారం తండాలో వీధి దీపాల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో అవసరమైన బీటీ రోడ్లు, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాలతో పాటు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటానని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు అందించిందని, గత పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయ లేదని విమర్శించారు. దేశంలో ఏ రాష్ట్రం లోనూ అమలు చేయని విధంగా తెలంగాణ లో రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం పేదలకు సొంత ఇళ్లు నిర్మించాలనే ఆలోచన కూడా చేయలేదని, తమ ప్రభుత్వం తొలి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండవ విడతలో 2.5 లక్షల ఇండ్లు, హైదరాబాద్‌కు మరో లక్ష ఇండ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను కొద్ది రోజుల్లో ప్రారంభిస్తామని వెల్లడించారు.రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న మంత్రి, ఇటీవల రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులను జమ చేశామని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ వరి కొనుగోళ్లు నిర్వహిస్తున్నామని, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా చెల్లిస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలన్నింటినీ రాబోయే కొద్ది నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. పాలేరుప్రాంతంలో భూ రీ-సర్వే చేపట్టామని, పరిశీలించి అర్హులైన వారికి పట్టాదారు పాస్‌బుక్ లు అందిస్తామని చెప్పారు. నకిలీ పాస్ బుక్ లను రద్దు చేసి, సర్వే ఆధారంగా ప్రతి రైతుకు న్యాయబద్ధమైన భూమికి పాస్‌బుక్ అందజేస్తామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలన్నింటినీ నెరవేర్చే ప్రభుత్వంగా ముందుకు సాగుతామని, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.అనంతరం లింగారం తండాలో రైతుతో కలిసి పొలంలోకి దిగి స్వయంగా ఎద్దుల అరకపట్టి దుక్కి దున్నారు. రైతులతో మమేకమై వ్యవసాయ పనులపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి, డీవైఎస్‌వో సునీల్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, లింగారం తండా సర్పంచ్, ఉప సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక లక్ష్యం.

సిద్దిపేటలో హరీష్‌రావు విస్తృత పర్యటన.. జయశంకర్‌కు నివాళి

రైతుల విద్యుత్ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీశారు రాఘవాపూర్ సబ్‌స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ

బాధిత కుటుంబాన్ని పరామర్శించి,జీఆర్ఎంబి అంశంపై ప్రభుత్వంపై విమర్శలు

సిద్దిపేట, ఆగస్టు 6(లోకల్ గైడ్):మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు గురువారం సిద్దిపేట నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ముస్తాబాద్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయనతో పాటు కేసీఆర్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ నదీ జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని ఆరోపించిన హరీష్‌రావు, గోదావరి జలాల వినియోగం, జీఆర్ఎంబీ ఎజెండా, బనకచర్ల ప్రాజెక్టు, సమ్మక్కసాగర్ నీటి కేటాయింపుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడుకోవడమే జయశంకర్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.అనంతరం సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి లాగ్‌బుక్‌ను పరిశీలించారు. రికార్డుల ప్రకారం రైతులకు రోజుకు కేవలం 10 గంటల 30 నిమిషాల త్రీఫేజ్ విద్యుత్ మాత్రమే అందుతున్నట్లు పేర్కొంటూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా చేయడం లేదని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయకసాగర్, మల్లన్నసాగర్‌లకు నీళ్లు నింపకపోవడంతో చెరువులు ఎండిపోతున్నాయని ఆరోపించారు.రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసి డబ్బులు చెల్లించినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్లు, అవసరమైన మెటీరియల్ అందడం లేదని, సిద్దిపేటలో వేలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. తాను మాట్లాడుతున్న సమయంలోనే విద్యుత్ సరఫరా నిలిచిపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పెండింగ్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, మెటీరియల్‌ను వెంటనే అందించి రైతులకు నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం ఇటీవల తండ్రిని కోల్పోయిన సిద్దిపేటకు చెందిన కాంట్రాక్టర్ వెంకటస్వామి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే సిద్దిపేట పట్టణం 36వ వార్డులోని బంగారు మైసమ్మ దేవాలయ బోనాల ఉత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించగా, ఆహ్వానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, రైతులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్లబాయితండా అభివృద్ధికి మరో అడుగు

రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ మౌలిక సదుపాయాలకు పెద్దపీట





మిడ్జిల్, ఆగస్టు 6:( లోకల్ గైడ్ ): మిడ్జిల్ మండలంలోని మర్లబాయితండాలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు లాంఛనంగా శ్రీకారం చుట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలు హర్షధ్వానాల మధ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మర్లబాయితండాలో నిర్మించనున్న సీసీ రోడ్డు పూర్తయితే ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో బురద, నీటి నిల్వల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు, రైతులు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు లేకుండా ప్రయాణించే అవకాశం కలుగుతుందని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని, గ్రామాభివృద్ధిలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి గౌస్, మాజీ మండల అధ్యక్షుడు తంగెళ్ల అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ సర్పంచ్ ఎడ్ల శంకర్, మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నరేందర్ రెడ్డి, సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపిటిసి సంపత్ కుమార్ ఉస్మాన్, గోదా కృష్ణ, పసుల శివ, పెద్దగుండ్ల తాండ సర్పంచ్ రాజు నాయక్, ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రెటరీ సైలజ, మాజీ వార్డు సభ్యుడు శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ వద్ద జయశంకర్ సార్ విగ్రహానికి నగర మేయర్ శ్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదుళ్ల శ్రీధర్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఇబ్రహీం, ఖలీల్, పెరిక స్వాతి వినాయక రాజు, అల్లి మల్లికార్జున్ యాదవ్, రేగట్టే లింగస్వామి, దోనాల నాగార్జున రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఈరోజు నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయం(ఇందిరా భవన్)లో జయశంకర్ సార్ ఫ్లెక్సీ కి , రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూలమాల నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అభివృద్ధి పథంలో గుంపెల్లగూడెం.. అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

సర్పంచ్ కృష్ణవేణి వీరబాబు





ఖమ్మం జిల్లా,కారేపల్లి (సింగరేణి ):లోకల్ గైడ్, ఆగష్టు 6 : మండలంలోని గుంపెల్లగూడెం గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో గ్రామంలోని అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ కృష్ణవేణి, వీరబాబు ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ పనులు గ్రామంలో రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపర్చనున్నాయి.వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామ అభివృద్ధికి అవసరమైన పలు పనులు దశలవారీగా చేపడుతున్నట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాల మెరుగుదల, వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు సర్పంచ్ కృష్ణవేణి నిరంతరం కృషి చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాపారావు, చారి, మాల్సూర్, మియాపూర్ శ్రీను, రామకృష్ణ, లక్ష్మీనర్సయ్య చారి, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గుంపెల్లగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.

## నాబార్డ్--సెట్విన్ ఆధ్వర్యంలో మహిళలకు వస్త్ర తయారీ, అపారెల్ శిక్షణ ప్రారంభం

20 రోజుల ఎల్ఈడీపీ కార్యక్రమంలో 30 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు నైపుణ్యాభివృద్ధి -- స్వయం ఉపాధి అవకాశాలే లక్ష్యం




సిద్దిపేట, ఆగష్టు 6(లోకల్ గైడ్):నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం ఆర్థిక సహకారంతో, సెట్విన్ ఆధ్వర్యంలో 30 మంది స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ+) మహిళలకు వస్త్ర తయారీ, అపారెల్ & హోమ్ ఫర్నిషింగ్ అంశాలపై 20 రోజుల లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ఈడీపీ) శిక్షణా కార్యక్రమం గురువారం సిద్దిపేటలో ప్రారంభమైంది. గ్రామీణ మహిళలకు నైపుణ్యాభివృద్ధి కల్పించి స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడం, మహిళా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అతిథులు తెలిపారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సుధీర్, యూబీఆర్‌సెటీ డైరెక్టర్ గేము నాయక్, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ జి. నికిల్ రెడ్డి, సెట్విన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అమీనా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు మహిళల ఆర్థిక సాధికారతకు నైపుణ్యాభివృద్ధి అత్యంత కీలకమని పేర్కొన్నారు. శిక్షణలో వస్త్ర తయారీ, గార్మెంట్ డిజైనింగ్, హోమ్ ఫర్నిషింగ్‌తో పాటు వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించి విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.శిక్షణలో పాల్గొన్న మహిళలు ఈ అవకాశాన్ని కల్పించిన నాబార్డ్, సెట్విన్ సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, శిక్షణను సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. కార్యక్రమం పరస్పర చర్చలు, ప్రశ్నోత్తరాలతో ముగిసింది.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన.. అభివృద్ధి పనులకు శ్రీకారం

గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ

కోహెడ మార్కెట్ కమిటీలో రూ.1.61 కోట్ల పనులకు శంకుస్థాపన

ధర్మసాగర్‌పల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



సిద్దిపేట, ఆగస్టు 6(లోకల్ గైడ్):రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా కోహెడ మార్కెట్ కమిటీలో వారి చిత్రపటాలకు నివాళు లర్పించారు. అనంతరం కోహెడ మార్కెట్ కమిటీలో రూ.1.61 కోట్ల వ్యయంతో ఓపెన్ షెడ్, ఫ్లాట్‌ఫారం, మీటింగ్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.తర్వాత కోహెడ మండలం ధర్మసాగర్‌పల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.250 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన న్యాయపరమైన చిక్కులు తొలగిపోయాయని, కుడి--ఎడమ కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేయడం తన బాధ్యత అని, ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి పరంగా ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.కాలువల భూసేకరణకు రైతులు సహకరించాలని కోరిన మంత్రి, కోహెడ--తంగళ్లపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బోర్‌వెల్ రీఛార్జ్ పాయింట్లను పెంచాలని, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పారు. ప్రతి గ్రామంలో స్టీల్ బ్యాంక్ వినియోగాన్ని పెంచి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, పెండింగ్‌లో ఉన్న పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభించని కాంట్రాక్టులను రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు గ్రామాభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి దుర్గం ప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్, వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతి రెడ్డి, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జయశంకర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం ఎస్పీ వినీత్



నారాయణపేట ఆగస్టు 6: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా వానికి సిద్ధాంతపరంగా బల మైన పునాది వేసి, తెలంగా ణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్త పల్లి జయశంకర్ ఆశయా లు అందరికీ ఆదర్శం అని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. జయశంకర్ జయంతి సంద ర్భంగా నారాయణపేట జిల్లా పోలీసు కార్యాలయం లో ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌర వం, సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి కోసం అంకితం చేశారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆయ న అందించిన మేధోపరమై న మార్గదర్శకత్వం, నిబద్ధ త, త్యాగం చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోతాయని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ కేవలం ఉద్యమకారుడే కాకుండా గొప్ప విద్యావేత్త, ఆలోచనాపరుడు, సమాజ సంస్కర్త అని ఎస్పీ కొని యాడారు. యువత ఆయ న నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావం, విలువలను ఆదర్శంగా తీసుకుని సమా జాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశం,రాష్ట్రం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్ బి డీఎస్పీ మహేష్, ఆఫీస్ సూపరింటెంట్ శ్యామ్ సుందర్ రాజు, ఎస్సై లు పురుషో త్తం, శ్రీనివాసులు, శ్వేత, శిరీష, వివిధ విభాగాల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## సంకల్ప సభకు తరలిన టి ఆర్ ఎస్ జయశంకర్ కు ఘన నివాళి



నారాయణపేట ఆగస్టు 6: నారాయణపేట నియోజక వర్గం నుండి బుధవారం హైదరాబాద్ సరూర్ నగర్ లో జరుగుతున్న సామజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ కు నారాయణపేట నియోజకవర్గం టీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గవినోళ్ల శ్రీని వాస్ ఆధ్వర్యంలో నియోజ కవర్గం నుండి 22 కార్లల్లో నాయకులు కార్యకర్తలు బయలు దేరి వెళ్లారు. అంతకు ముందు నారాయ ణపేట జిల్లా కేంద్రంలో ప్రొఫె సర్ జయశంకర్ జయంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో టి ఆర్ ఎస్ నారాయణ పేట్ నియోజకవర్గం ఇంచా ర్జి గవినోళ్ల శ్రీనివాస్,దామర్ గిద్ద మండలం అధ్యక్షులు నర్సింహా రెడ్డి ప్రధాన కార్య దర్శి శ్రీనివాస్ గౌడ్,లోకుర్తి మనిక్యప్ప,లింగారెడ్డి పల్లి నారాయణ,పిల్లే బండ నర్సి ములు,నర్సాపూర్ లాల ప్ప,పాకిరప్ప,అశోక్,విట్లపూర్ భీంశప్ప , నర్సప్ప, అశన్ పల్లి నారాయణ రెడ్డి,రమేష్,నర్సింహా గ్రామ అధ్యక్షులు, కేశవ్, లోకుర్తి వెంకటప్ప, దేశాయ్ పల్లి శ్రీనివాస్. అప్పంపల్లి రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాగనూర్ లో ఫీజు బకాయి...బిజెపి లడాయి



నారాయణపేట ఆగస్టు 6:బి జె వై ఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల బకాయి లు , రియంబర్స్మెంట్లను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలనీ కోరు తూ గత 10రోజుల నుండి ఫీజుల బకాయి-బిజెపి లడాయి కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మాగ నూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలో బీజేవైఎం మాగనూరు శాఖ ఆధ్వర్యంలో కార్యక్ర మం నిర్వహించి విద్యార్థుల కు వివరించారు.తెలంగాణ వ్యాప్తంగా 15000 కోట్ల రూపాయల ఫీజు బకాయి లను విడుదల చేయాలనీ లేనిపక్షంలో ముమ్మందు బి జె వై ఎం ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళన కార్యక్రమాలు చెపడతమని నాయకులు హేచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బిజెవైయం జిల్లా కార్యదర్శి ఆర్.మంజునా థ్,వార్డ్ సభ్యులుపాటిమీది భరత్,బిజెవైయం నాయకు లు సుమంత్,రాజేష్ గౌడ్, కృష్ణా మండల అధ్యక్షులు వట్టేవోలసురేష్,ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సేవలు స్ఫూర్తిదాయకం కలెక్టర్ ప్రియాంక

### కలెక్టరేట్‌లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



నారాయణపేట ఆగస్టు 6:తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడి న మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయ న ఆలోచనలు, రచనలు, పరిశోధనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొ న్నారు.కార్యక్రమంలో ఎస్ డీసీ రాజేందర్ గౌడ్, ఏవో అనిల్ కుమార్, బీసీ సంక్షే మ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్వో రషీద్, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పేట విద్యార్థుల ప్రతిభ

మూడు బంగారు, ఒక వెండి పతకం.



నారాయణపేట ఆగస్టు 6:విశాఖపట్నం జిల్లా గాజు వాకలో ఆగస్టు 2న నిర్వ హించిన 4వ జాతీయ స్థాయి డ్రాగన్ షోటోఖాన్ కరాటే-డో స్పోర్ట్స్ ఛాంపి యన్‌షిప్‌లో నారాయణ పేట జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మూడు బంగారు, ఒక వెండి పతకాలను సాధించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలబెట్టారు.పోటీల్లో అండర్-12 విభా గంలో ఆదిత్య ఫైట్ విభా గంలో బంగారు పతకం సాధించగా, అండర్-14 విభాగంలో టీ. సూర్య అన్విత్ ఫైట్ విభాగంలో బంగారు పతకం,ధనియాల్ కాటా విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకున్నా రు. అండర్-18 విభాగంలో నరసప్ప ఫైట్ విభాగంలో వెండి పతకం సాధించారు.ఈ జాతీయ స్థాయి పోటీ ల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక,కేరళ, తమిళనా డు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొ ని ప్రతిభ కనబర్చారు.అయితే జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన నారా యణపేట జిల్లా విద్యార్థు లను గురువారం జిల్లా కలె క్టర్ సీహెచ్ ప్రియాంక అభినందించిసన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె. అంజన్ ప్రసాద్, ఎగ్జామినర్ సి. అంబ్రేష్ మాస్టర్, టోర్న మెంట్ ఇన్‌చార్జ్ మొహమ్మ ద్ సలీం, నారాయణపేట జిల్లా ప్రెసిడెంట్ అశోక్, ఉమ్మడి మండలాల ప్రెసిడెంట్ తాయప్ప, కరాటే మాస్టర్లు అనిల్, జయశ్రీ, నవీన్, తాయ్యబ్, శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## కొనసాగుతున్న లయన్స్ క్లబ్ 'అన్నదానం'




నారాయణపేట, ఆగస్టు 6 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగం గా గురువారం నారా యణపేట పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా లో బాటసారులకు లయ న్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరినారాయణ్ బట్టడ్, క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ లు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చిన వారికి,పేదలకు భోజనం వడ్డించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్రమానికి రైతులు, ప్రజల నుంచి విశే ష స్పందన లభించింద న్నారు..ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ మోహన్ కుమార్ కోనా, సభ్యులు లయన్ కన్నా జగదీష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు చిరస్మరణీయం

సర్పంచ్ బానోత్ పద్మావతివీరభద్రం , కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 6 : మండలంలోని పేరుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్నే అంకితం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా పేరుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ గారు తెలంగాణ సమాజానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చూపిన అంకితభావం, దార్శనికత, త్యాగం, ఉద్యమ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, భావితరాలు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ గారి జీవిత విశేషాలను స్మరించుకుంటూ ఆయన అందించిన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, మాజీ ఉపసర్పంచ్ బుడిగ ప్రభాకర్, కల్లూరి హైమావతి, ఎల్లబోయిన నరసింహారావు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ గారికి ఘనంగా నివాళులర్పించారు.

## మొక్కలు నాటుదాం
## పర్యావరణాన్ని కాపాడుకుందాం సర్పంచ్ శ్రీను నాయక్

గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత తప్పకుండా నిర్మించుకోవాలి

అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తా

ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసిన సర్పంచ్‌పార్టీ లకు అతీతంగా యువకులు గ్రామ అభివృద్ధి కోసం

ముందుకు రావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు తండా గ్రామ సభలో గ్రామ సర్పంచ్ ఎం శ్రీను





( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఫరూక్నగర్ మండలం దేవునిబండ తండా గ్రామపంచాయతీ లో సర్పంచ్ శ్రీను అధ్యక్షతన ఈరోజు జరిగిన గ్రామ సభలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పాల్గొని మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా మన ఇంటి ఆవరణలో మొలిచిన పిచ్చి మొక్కలు పీకి శుభ్రం చేసుకోవాలి మోరీలు దుర్వాసన రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామంలో పలు అభివృద్ధి అంశాల పై చర్చించి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు.సర్పంచ్ శ్రీను తమ్ముకుండా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు ఏ కార్య క్రమంలో ఉప సర్పంచ్ శ్యామ్ లాల్ గారు కార్యదర్శి గీతా వార్డు సభ్యులు శమంత సుభాకర్ అంగన్వాడీ టీచర్ సుమతి ఆశ వర్కర్లు లలిత యువకులు ఈశ్వర్ రమేష్ శివ సురేష్ పవన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మహిళా ప్రతిభకు వేదికగా
## ' ఫెమినైన్ 2026 ఫెస్ట్ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

ఆగస్టు 23న బేగంపేట ఫ్యామిలీ వరల్డ్ లో నిర్వహణ

విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు




కుత్బుల్లాపూర్ ఆగస్టు 06( లోకల్ గైడ్ ప్రతినిధి) మహిళా విద్యార్థినులు, మహిళా అధ్యాపకుల్లోని ప్రతిభ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను వెలికితీసేందుకు ఫెమినైన్ ఉమెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల 2026 ఫెస్ట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రముఖ విద్యావేత్తలు ప్రొఫెసర్ డా. కె. జయశంకర్, ప్రొఫెసర్ డా. శ్రీనివాస బాబా, స్టాన్లీ అండ్ మెథడిస్ట్ ప్రిన్సిపాల్ స్కేట్ ప్రొఫెసర్ డా. బి.ఎల్. రాజు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవం ఆగస్టు 23, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హైదరాబాద్ బేగంపేటలోని ఫ్యామిలీ వరల్డ్‌లో జరగనుంది. రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన మహిళా విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు ఇందులో పాల్గొనే అవకాశం కల్పించారు. కార్యక్రమంలో సాంకేతిక, సాంస్కృతిక విభాగాలకు చెందిన పలు పోటీలు నిర్వహించనున్నారు. ప్రతి పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు పాయింట్లు కేటాయించి, వివిధ విభాగాల్లో సాధించిన మొత్తం పాయింట్ల ఆధారంగా అత్యధిక మార్కులు సాధించిన కళాశాలకు ప్రతిష్ఠాత్మకమైన ఫెమినైన్ కళాశాల టైటిల్‌ను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.అలాగే ఫ్యాషన్ వాక్‌లో అత్యుత్తమ ప్రతిభ, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వాన్ని ప్రదర్శించిన మహిళా విద్యార్థినికి ఫెమినైన్ మిస్ కళాశాల ', మహిళా అధ్యాపకురాలికి ఫెమినైన్ ఆచార్యాన్ని కళాశాల 2026 బిరుదులు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఫెమినైన్ ఉమెన్స్ క్లబ్ అధ్యక్షురాలు అను చౌదరి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, సెక్రటరీ ఆశాదేవి తదితరులు మాట్లాడుతూ, విజేతలకు నగదు బహుమతులు,ట్రోఫీలు,ప్రశంసాపత్రాలుఅందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు తమ ప్రతిభను స్వేచ్ఛగా ప్రదర్శించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, కళాత్మక నైపుణ్యం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని కల్పించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆవిష్కరించిన ఫెమినైన్ కళాశాల 2026 ఫెస్ట్' పోస్టర్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీడియా ప్రతినిధులను కోరారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలల మహిళా విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## మెల్లగూడ తండాలో
## హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

తాండాలలో వెలుగులు నింపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

మెల్లగూడ గ్రామపంచాయతీలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు





( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూక్ నగర్ మండల పరిధిలోని మెల్లగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల కొంగగూడ మరియు కలోని తాండాలలో స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు.ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా,తన సొంత నిధులతో రెండు అత్యాధునిక హై మాస్ట్ లైట్లను ఏర్పాటు చేయించారు.తమ సమస్యను విని సొంత ఖర్చులతో లైట్లను ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి మెల్లగూడ గ్రామ పంచాయతీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నిన్న బుధవారం రాత్రి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గ్రామస్తుల సమక్షంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంగారవినాయక్,ఉపసర్పంచ్ పాత్లావత్ రాజు,కౌన్సిలర్ రఘునాథ్ యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు పాపిరెడ్డి గూడ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి,వెంకన్నగూడ లక్ష్మణ్ నాయక్,ఇన్ముల్ నార్వ అజయ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, మెల్లగూడ వార్డ్ సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు
## ఆల్ఫోర్స్ స్కూల్ లో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 (లోకల్ గైడ్ తెలంగాణ) సంస్కృతిసాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగకు తెలంగాణలో ప్రత్యేక స్థానం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బోనాల పండుగను విద్యార్థులచే అంగరంగ




వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవంగా భావించే బోనాల పండుగను ఆషాడమాసంలో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి కుటుంబం సుఖ సంతోషాలు, ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం కలగాలని ప్రార్థిస్తారని తెలిపారు. గతంలో హైదరాబాదుకు పరిమితం అయిన బోనాల పండుగకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు రావడంతో ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో, అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయాలకు తీసుకెళ్తారని, పోతరాజు నృత్యాలు, డప్పు వాయిద్యాలు, జానపద నృత్యాలు, బోనాల ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయనీ అన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ ఒకే వేదికపై తీసుకువచ్చే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటి చెప్తుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు తెలిపేందుకే పాఠశాలలో ప్రతిఏటా బోనాలను నిర్వహించి విద్యార్థులను చైతన్య చైతన్య పరుస్తున్నామన్నారు. పోతరాజు, అమ్మవారి వేషధారణలో విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06 (లోకల్ గైడ్ తెలంగాణ)ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధనలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకృష్ణ గౌడ్ ప్రజాప్రతినిధులు పంచాయతీ కార్యదర్శి, కే అశోక్, హెచ్.ఎం, వేణు, గుడికందుల నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్, అంగన్వాడి టీచర్, ఓదేశ్వరి వార్డు సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి, నిజమైన ప్రజా నాయకులు కీ.శే పల్లా
## జాన్ రాములు మనవరాలు, ప్రముఖ సమాజ సేవకుడు

పల్లా కిరణ్ కుమార్తె పల్లా హాసిని పుట్టినరోజు సందర్భంగా నిరుపేద అనాథ బాలికలకు శానిటరీ పాడ్స్ మరియు కాళ్లకు కొత్త చెప్పులు పంపిణీ చేసి, బాలికల మధ్య కేక్ కట్ చేసి, వారికి చాక్లెట్లు ,కేక్ పంపిణీ చేసి అనాథ బాలికలకు అండగా నిలిచిన పల్లా కిరణ్.



ఖమ్మం,ఆగస్టు6, లోకల్ గైడ్:స్థానిక ఖమ్మం శాంతినగర్ ఏరియాలో శాంతి నగర్ బాల బాలికల స్కూల్ నందు చదువుకుంటున్న నిరుపేద బాలికలకు శానిటరీ పాడ్స్ లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో, అదేవిధంగా సెయింట్ మేరీస్ బాలికల హాస్టల్లో నివసిస్తున్న అనాధ బాలికలకు పాదరక్షలు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో పల్లా కిరణ్ దృష్టికి తీసుకురాగా తన కుమార్తె పల్లా హాసిని పుట్టినరోజు సందర్భంగా ఆ బాలికల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని బాలికలకు ఆరు నెలలకు సరిపడా శానిటరీ పాడ్స్ మరియు కాళ్లకు కొత్త చెప్పులు ఇచ్చి మరోసారి మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్.గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట, కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ మరియు పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు మరియు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి
## జయంతి వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర



మధిర ఆగస్టు6, లోకల్ గైడ్:తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో గౌరవనీయులైన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్+ శంకర్ గారు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి చిత్రపటానికి ప్రిన్సిపల్ శంకర్ గారు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ గారు చేసిన విశిష్ట కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి యువతకు, భావితరాలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజాభివృద్ధి, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చీూ్ాూా దీ తౌరియా,ఖ గురవయ్య,=జఌ సాంబయ్య, + విక్రమ్,దీ ఉపేందర్ అధ్యాపక సిబ్బంది ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారికి ఘన నివాళులర్పించారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త
## ఆచార్య జయశంకర్ కు ఘన నివాళులు

వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో పూలమాలలు వేసి అంజలి ఘటించిన మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ

తెలంగాణ చరిత్రలో జయశంకర్ సేవలు చిరస్మరణీయం: కమిషనర్ రామచంద్రరావు



ఖమ్మం జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ ఆగస్టు 06:తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మరియు మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం, మార్గదర్శకత్వం మరియు త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. మొక్కవోని దీక్ష, సాహసోపేత పోరాటంతో ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఆద్యుడిగా నిలిచారని, ఆయన జీవితం సమాజంలో ఎంతటి గొప్ప మార్పుకైనా కారణం కాగలదని నిరూపించే మహోన్నత ఉదాహరణ అని పేర్కొన్నారు.తెలంగాణ చరిత్రలో ఆయన స్థానం శాశ్వతమని, తెలంగాణ గౌరవాన్ని, సామాజిక-రాజకీయ అస్తిత్వాన్ని మరియు స్వాభిమానాన్ని పరిరక్షించుకోవడమే మనం ప్రొఫెసర్ జయశంకర్‌కు అందించే నిజమైన ఘన నివాళి అని చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సుధీర్, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావంతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

..... ఏఐయుకేఎస్ డిమాండ్ఆగస్టు 8న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా,

9న కలెక్టరేట్ ముట్టడికి పిలుపుమండల కమిటీ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కంగాల కల్లయ్య పిలుపు




లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటరాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండిపోయి తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ డిమాండ్ చేసింది. గురువారం అశ్వారావుపేట మండల కమిటీ సమావేశం స్థానిక నాయకులు కంగాల కన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు కంగాల కల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వర్షాలు బాగా కురుస్తాయని ఆశించి సాగుకు సిద్ధపడ్డ రైతులకు తీవ్ర నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్ నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, రాష్ట్రంలోని 12,760 గ్రామాలకు గాను 11,479 గ్రామాలు కరువు బారిన పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. మొలకెత్తిన పంటలు వాడిపోవడమే కాకుండా, భూగర్భ జలాలు అడుగుంటి త్రాగునీరు, పశుగ్రాసం కొరత తీవ్రంగా మారిందన్నారు. వర్షాభావంతో నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరానికి తగిన నష్టపరిహారం చెల్లించాలని, తిరిగే ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం స్వల్పకాలిక పంట విత్తనాలు, ఎరువులను ఉచితంగా, సకాలంలో క్షేత్రస్థాయిలో అందించాలని, రైతుల పాత రుణాలను ఒకేసారి పూర్తిగా మాఫీ చేసి, పంటల సాగు కోసం వడ్డీ లేని కొత్త రుణాలను తక్షణమే మంజూరు చేయాలని, పంటల భీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సాగు, తాగునీటి ప్రాజెక్టులలోని లోపాలను సరిదిద్ది గ్రామాలకు నీటి సరఫరా పునరుద్ధరించాలని, పోడు భూముల సాగుకు అటవీ అధికారులు కలిగిస్తున్న ఆటంకాలను వెంటనే తొలగించాలని, పట్టా పొందిన పోడు భూముల్లో ట్రాక్టర్ల వాడకంపై విధించిన ఆంక్షలను ఎత్తివేసి, పట్టాలు రాని పోడు భూములకు వెంటనే పట్టాలు ఇప్పించాలని, కరువు పరిస్థితుల్లో నిరుద్యోగులుగా మారిన రైతు కూలీలకు ఉపాధి హామీ చట్టం కింద రోజుకు రూ. 600 కూలీ ఇస్తూ పనులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ?రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) పిలుపు మేరకు ఈనెల 8వ తేదీన అశ్వారావుపేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా, మరియు 9వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమాల్లో రైతులు, కౌలు రైతులు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు స్పందించని పక్షంలో ఇతర రైతు సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐయుకేఎస్ మండల కార్యదర్శి గొంది లక్ష్మణరావు, ముఖ్య నాయకులు మడకం రామకృష్ణ, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు వాసం బుచ్చిరాజులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపాటి వేణుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి
## రంగారెడ్డి జిల్లా బేడ బుడగ జంగం జనసంఘం ఏకగ్రీవ తీర్మానం




కుత్బుల్లాపూర్ ఆగస్టు 06( లోకల్ గైడ్ ప్రతినిధి)సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశం లోబేడ బుడగ జంగం సమాజ అభ్యున్నతి కోసం రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ సమాజ హక్కుల సాధనకు విశేష సేవలందిస్తున్న బేడ బుడగ జంగం జనసంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు కి తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి కల్పించాలని బేడ బుడగ జంగం జనసంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మేరకు జిల్లా కమిటీ తీర్మానాన్ని విడుదల చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి వినతిని పంపినట్లు తెలిపింది .జిల్లా కమిటీ వెల్లడించిన వివరాల ప్రకారం, గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బేడ బుడగ జంగం సమాజం గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో విస్తృత ప్రచారం నిర్వహించి పార్టీ విజయానికి తమ వంతు కృషి చేసిందని పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు ప్రక్రియనుప్రారంభించగానే, రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 26 జిల్లాల్లో విలేకరుల సమావేశాలు నిర్వహించి బేడ బుడగ జంగం సమాజాన్ని మాల, మాదిగ వర్గాలతో కలపకుండా ప్రత్యేక ఉపవర్గంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఉద్యమాన్ని ముందుండి నడిపించారనితెలిపారు.రాష్ట్ర మంత్రులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించడంతో పాటు, ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్‌ను కలిసి సమాజ సమస్యలను వివరించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించి ప్రతి జిల్లాలో బేడ బుడగ జంగం సమాజాన్ని ప్రత్యేక ఉపవర్గంగా గుర్తించాలని వినతిపత్రాలు అందజేయడం ద్వారా ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో సిరిపాటి వేణు కీలక పాత్రపోషించారని కొనియాడారుకామారెడ్డి జిల్లాలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాల సమస్యపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అర్హులైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు అయ్యేలా కృషి చేయడం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపు, హైదరాబాద్‌లో బేడ బుడగ జంగం ఆత్మగౌరవ భవనం నిర్మాణం వంటి అంశాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం వంటి అనేక కార్యక్రమాలను ఆయన సమర్థవంతంగా నిర్వహించారని జిల్లా కమిటీ పేర్కొంది.విద్య, ఉద్యోగాలు, ఉపాధి, సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అన్ని రంగాల్లో బేడ బుడగ జంగం సమాజానికి న్యాయం జరిగేలా ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తున్న నాయకుడిగా సిరిపాటి వేణు నిలిచారని తెలిపింది. గత నాయకత్వాలతో పోల్చితే సమాజాన్ని సంఘటితం చేయడం, ప్రభుత్వంతో సమన్వయం సాధించడం, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేయడంలో ఆయన నాయకత్వం ప్రత్యేక గుర్తింపు పొందిందని కొనియాడారుస్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలంగాణలో మాల, మాదిగల తర్వాత జనాభాపరంగా మూడో అతిపెద్ద ఎస్సీ వర్గంగా ఉన్న బేడ బుడగ జంగం సమాజానికి ఇప్పటి వరకు తగిన రాజకీయ గుర్తింపు లేదా ఉన్నత పదవులు లభించలేదని జిల్లా కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం సామాజిక న్యాయం దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్నచర్యలనుస్వాగతిస్తున్నామని, సమాజ సేవ, ఉద్యమ నిబద్ధత, నాయకత్వ సామర్థ్యం, ప్రజల్లో ఉన్న ఆదరణను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ని తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని రంగారెడ్డి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.ఈ తీర్మానంపై రాష్ట్ర జనరల్ సెక్రటరీ పత్తి బసవశివ మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పరి జంగయ్య సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1నాటి ధర్నాను విజయవంతం చేద్దాం

### పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి



నారాయణపేట ఆగస్టు 6:ఉపాధ్యాయ సమస్యలపై సెప్టెంబర్ 1న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి పిలుపు నిచ్చారు. గురువా రం పిఆర్టియు టీఎస్ ధన్వాడ మండల శాఖ అధ్యక్షులు కే. కిష్టయ్య , ప్రధాన కార్యదర్శి ఎం. లక్ష్మ న్న, జిల్లా కార్యదర్శి శ్రీనివా సులు ఆధ్వర్యంలో మండ లంలోని పాఠశాలలలో పిఆర్టియు టీఎస్ 2026 -2027 విద్యా సంవత్సరా నికి సభ్యత్వ నమోదు కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ అపరి ష్కృత ఉపాధ్యాయ సమ స్యల సాధన పిఆర్టియుతో నే సాధ్యమవుతుందని అన్నారు. పలు పాఠశాలలో ఉపాధ్యాయులను ఉద్దేశిం చి మాట్లాడుతూప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పి.ఆర్.సి, డి ఏ లు,బిల్లులు పెండింగ్లో పెట్ట డం సగటు ఉద్యోగ ఉపా ధ్యాయులకు ఇబ్బందిక రంగా పరిణమిచ్చిందని అన్నారు.ప్రభుత్వము వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకొని 51 శాతం ఫిట్మెంట్తో ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవి ధంగా ప్రభుత్వము హెల్త్ కార్డ్స్ అమలులో ఉన్న సమస్యలను గురించి, కేంద్ర ప్రభుత్వము, హైకోర్టు 20 03 డీఎస్సీ ఉపాధ్యా యులకు పాత పెన్షన్ ఇవ్వాలని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము కాల యాపన చేయడం దురదృ ష్టకరమన్నారు. అదేవి ధంగా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో సిపిఎస్ ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ అమ లుపరుస్తామని చెప్పి దాదా పు మూడు సంవత్సరాలై నా అమలు చేయకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయు లలో అసహనం పెరిగిపో తుందని అన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభు త్వము వెంటనే సిపిఎస్ రద్దు, అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలను కలగజే యాలని అన్నారు. అన్ని రకాల ప్రమోషన్లను ఇవ్వా లని డిమాండ్ చేశారు. సంఘపక్షాన పెద్ద మొత్తం లో ఉపాధ్యాయులు పాల్గొనాలని, పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పి అర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షులు నాగార్జున రెడ్డి,సత్య నారాయణ జిల్లా ఉపాధ్య క్షులు గౌస్,నర్సింహా రెడ్డి, జిహెచ్ఎం రఘు మోహన్ , సురేష్ , రవి వర్మ గారు, రమేష్ లక్ష్మీ , చంద్రం నాయ క్ , వెంకటరాములు ,శిరీష , ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం అనురాధ, అనిత , రాధిక, చెన్నమ్మ, మానస, భారత మ్మ , భాస్కర్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాల లు

### కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్




నారాయణ పేట ఆగష్టు 6: మాగనూరు మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు గురువారం యమ్ ఈ ఓ గణేష్ సింగ్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, స్థానిక సర్పంచ్ తనయుడు దండు సత్యనారాయణ, ఉప సర్పంచ్ పెద్దింటి రాజు, మక్తల్ మాజీ మార్కెట్ డైరెక్టర్ వాకిటి శ్రీనివా స్,స్కూల్ డ్రెస్లు, షూస్ ఉచితంగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, విద్యార్థి బృందం, ఐకెపి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల్లో ఉద్యమకారులకు

### సము చిత స్థానం కల్పించాలి షేక్ ఫారూక్ హుస్సేన్.



నారాయణపేట ఆగస్టు 6:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ షేక్ ఫారూక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరా రు.నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డె న్స్ లో గురువారం నిర్వ హించిన ఉద్యమకారుల జిల్లా సమన్వయ సమావే శంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడా రు. ఈ సమావేశానికి సరా ఫ్ నాగరాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భం గా పలువురు ఉద్యమకా రులు మాట్లాడుతూ తెలం గాణ ఉద్యమంలో పాల్గొని తమ సర్వస్వాన్ని కోల్పో యామని, కొందరు ప్రాణ త్యాగం చేశారని, వారి కుటుంబాలకు ఇప్పటికీ తగిన ఆర్థిక భరోసా అంద డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.షేక్ ఫారూక్ హుస్సే న్ మాట్లాడుతూ, ఉద్యమ కారుల వివరాలను సేకరిం చేందుకు ప్రభుత్వం ఏర్పా టు చేసిన కమిటీ కనీసం ఉమ్మడి జిల్లా కేంద్రాలను సందర్శించి ఉద్యమకారుల అభిప్రాయాలు తెలుసుకో వాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యమకారులకు నామినేటెడ్ రాజకీయ పద వుల్లో ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి జిల్లాలో ఐదు సింగిల్ విండో అధ్యక్ష పదవులు, కార్పొరేషన్ చైర్మన్లలో పది రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులను ఉద్యమకారు లకు కేటాయించాలని కోరారు.అదనంగా ఆయన ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారుఅమరుల కుటుంబాల్లో అర్హులైన ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.అమరుల భార్య లేదా భర్తకు నెలకు రూ.50 వేల పెన్షన్ మంజూరు చేయాలి.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు నెలకు రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలి.ఉద్యమకారులు కోరుకున్న గ్రామం, పట్టణం లేదా నగరంలో 250 గజాల ఇంటి స్థలం కేటాయించి, ప్రభుత్వం ఇంటిని నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాం డ్ చేశారు. అనంతరం జరి గిన సమావేశంలో షరాఫ్ నాగరాజును జిల్లా కన్వీన ర్గా, రామ్రెడ్డిని కో-కన్వీ నర్గా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.నూతన జిల్లా కన్వీ నర్ సరాఫ్ నాగరాజు మాట్లాడుతూ త్వరలో కొడంగల్, మక్తల్, నారాయ ణపేట నియోజకవర్గాల ఉద్యమకారులను సమీక రించి భారీ ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ సమావే శంలో ఉద్యమకారులు అబ్దుల్ జహీద్, వీరన్న, కావలి గోపాల్, ఆషిరెడ్డి, కృష్ణ, వెంకట శాస్త్రి, షరీఫా బేగం, భారతి, సతీష్, లక్ష్మా రెడ్డి, వెంకట్రెడ్డి, కిష్టప్ప, వేణుగోపాల్, నరసింహులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీ లు

### టౌన్ ఎస్ఐ వెంకటే శ్వర్లు




నారాయణపేట ఆగస్టు 6: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లాలో డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల నిర్మూలన లక్ష్యంగా నారాయణపేట పట్టణంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వ హించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఈగల్ ఫోర్స్ బృందంతో కలిసి ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నిఫర్ పోలీసు జాగిలం "విక్కి" సహాయం తో బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు, పాన్ షాపులు, రెస్టారెంట్లు అనుమానా స్పద ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు.డ్రగ్స్, గంజా యి వంటి మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్ట మైన చర్యలు చేపడుతు న్నారని తెలిపారు. యువ త మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, డ్రగ్స్ సమాజా న్ని నాశనం చేసే ప్రమాదకర మైన వ్యసనమనిఅన్నారు.ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా లేదా వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదాడయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చి న వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతా యని తెలిపారు.ఈ తనిఖీ ల్లో నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్ ,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలు స్ఫూర్తిదాయకం

### 92వ జయంతిని ఘనంగా నిర్వహించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి 92వ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డా. రాహుల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. సేవాభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. .ఈ కార్యక్రమంలో మాతా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ అక్కినేపల్లి దీప, అదనపు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ పెండెం శంకర్, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ కె. నగేష్, అసంక్రమణ వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ అబ్దుల్ జమీర్, ఆరోగ్య విద్యా విస్తరణ అధికారి ఏ. అంజయ్య గౌడ్, జిల్లా టీఎన్జీవోల కార్యదర్శి జేజాల శేఖర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు భైరబోయిన భిక్షం, జిల్లా ప్రోగ్రాం అధికారి గురిజ విష్ణు, నల్లగొండ డివిజన్ సూపర్వైజర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.సుమారు 150 మంది ఆరోగ్య సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## "ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా పాము కాటుకు మందును గ్రామంలో అందుబాటులో ఉంచడం ఆదర్శప్రాయమైన చర్య."



పెద్దపల్లి, ఆగస్టు, 6:( లోకల్ గైడ్ ) పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం, : ప్రజల ప్రాణాలను కాపాడడమే ధ్యేయంగా ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామ సర్పంచ్ బొంగొని రమా శ్రీనివాస్ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో ఎవరైనా పాము కాటుకు గురైన సందర్భంలో అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వినియోగించేందుకు పాము కాటుకు సంబంధించిన అత్యవసర మందును గ్రామంలో అందుబాటులో ఉంచారు.వర్షాకాలంలో పాముల సంచారం పెరిగే నేపథ్యంలో గ్రామ ప్రజలకు తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే వరకు ప్రాథమిక సహాయం అందించేందుకు ఈ చర్యలు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం ఇతర గ్రామ పంచాయతీలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ బొంగొని రమా శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల అవసరాలను గుర్తించి ముందుచూపుతో తీసుకున్న ఈ నిర్ణయం గ్రామానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిచిన మందడపు శ్రీనివాసరావుకు ఘన సన్మానం

### న్యాయ వ్యవస్థలో ప్రజలకు న్యాయం అందేలా కృషి చేయాలి: సిపిఎం నేతలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి వైరా , లోకల్ గైడ్ ఆగస్టు 06 తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రముఖ న్యాయవాది, ఐలు రాష్ట్ర నాయకులు, వైరా ఉద్యమ బిడ్డ మందడపు శ్రీనివాసరావును సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైరా మిట్టపల్లి గార్డెన్లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మందడపు శ్రీనివాసరావును శాలువాతో సన్మానించి, పూలదండ వేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందడపు శ్రీనివాసరావు విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలతో మమేకమై, ఎస్ఎఫ్ఐలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. విద్యార్థులు, ప్రజల హక్కుల కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నారని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో న్యాయవాద వృత్తిలో కూడా ప్రజల పక్షాన నిలుస్తూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు.బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా వైరా ప్రాంతానికి, ఉద్యమ నేపథ్యానికి గౌరవం తీసుకువచ్చారని అన్నారు. న్యాయ వ్యవస్థ ద్వారా పేదలు, బలహీన వర్గాలు, సామాన్య ప్రజలకు న్యాయం అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. మందడపు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో. అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు చూపిన మార్గంలో ప్రజలకు న్యాయం అందే విధంగా. ఉద్యమాల సందర్భంగా కార్యకర్తలపై జరిగే దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చేస్తానని తెలిపారు.అభినందన సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మందడపు శ్రీనివాసరావుకు పూలమాలలు వేసి ఘనంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు , బందారు రమేష్,తాళ్లపల్లి కృష్ణ, డివిజన్ నాయకులు మచ్చా మణి, బాణాల శ్రీనివాసరావు, చెరుకుమల్లి కుటుంబరావు, తోట నాగేశ్వరరావు న్యాయవాదు భూక్యా నాగేశ్వరరావు,రాజు, కొప్పుల కృష్ణయ్య, వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, బోయినపల్లి శ్రీనివాసరావు, మాంగంటి తిరుమలరావు, తూము సుధాకర్, షేక్ జమాల్ సాహెబ్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, కొంగర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బెజవాడ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.**

## యశోత్సవ్లో ఆమనగల్ లయన్స్ క్లబ్కు అవార్డుల పంట

### 15 జిల్లా అవార్డులు, 3 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అవార్డులు -- అత్యుత్తమ క్లబ్గా ఆమనగల్ లయన్స్కు ఘన గుర్తింపు




లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 6 లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్--320ఏ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లయన్స్ భవన్లో ఘనంగా నిర్వహించిన "యశోత్సవ్" జిల్లా అవార్డుల వేడుకలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సేవా కార్యక్రమాలకు విశేష గుర్తింపు లభించింది. 2025--26 సంవత్సరంలో సమాజ సేవలో చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా క్లబ్ మొత్తం 15 ప్రతిష్ఠాత్మక జిల్లా అవార్డులు, 3 ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అవార్డులు అందుకుని జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది.డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. మహేంద్రకుమార్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేయగా, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అత్యుత్తమ క్లబ్గా, క్లబ్ అధ్యక్షుడు లయన్ కె. గోవర్ధన్ రెడ్డి అత్యుత్తమ అధ్యక్షుడిగా, లయన్ గంప శ్రీను అత్యుత్తమ కార్యదర్శిగా, లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి అత్యుత్తమ కోశాధికారిగా, లయన్ పాషా అత్యుత్తమ పీఆర్ఓగా అవార్డులు అందుకోవడం విశేషంగా నిలిచింది.దశాబ్దాలుగా లయన్స్ ఉద్యమానికి విశిష్ట సేవలు అందించిన పీడీజీ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు ప్రదానం చేయడం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే లయన్ సందడి నరేందర్ రెడ్డి, లయన్ డా. దామోదర్ రెడ్డిలకు అచీవ్మెంట్ అవార్డులు, లయన్ వీరబొమ్మ భిక్షపతి, లయన్ జూలూరి రమేష్, లయన్ పి. అంజిరెడ్డిల కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అవార్డులు లభించాయి. లయన్ ఎస్. జనార్ధన్ రెడ్డి ఉత్తమ రీజియన్ చైర్మన్, లయన్ జూలూరి లింగయ్య ఉత్తమ జోన్ చైర్మన్ అవార్డులు అందుకున్నారు.సేవా కార్యక్రమాల విభాగంలో బెస్ట్ మీల్స్ ఆన్ వీల్స్, ఉత్తమ పర్మనెంట్ ప్రాజెక్ట్ (స్కిల్ డెవలప్మెంట్ సెంటర్), ఉత్తమ సైన్స్ ఎగ్జిబిషన్, ఉత్తమ హెల్త్ క్యాంప్స్, ఉత్తమ డయాబెటిక్ గుర్తింపు, ఉత్తమ కంటి పరీక్ష నిర్వహణ, ఉత్తమ డయాలసిస్ సపోర్ట్ ప్రోగ్రామ్, ఉత్తమ రక్తదాన శిబిరం నిర్వహణ తదితర విభాగాల్లో క్లబ్ అవార్డులు సొంతం చేసుకుంది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు లయన్ కె. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, 2025--26 సంవత్సరంలో క్లబ్ ఆధ్వర్యంలో 474 సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. వీటిలో 120 డయాలిసిస్, డయాబెటిక్ శిబిరాలు, 44 కంటి వైద్య శిబిరాలు, 3 మెగా హెల్త్ క్యాంపులు, 10 మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాలు, 4 శాశ్వత సేవా ప్రాజెక్టులు, 10 అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ఈ అవార్డులు ప్రతి లయన్ సభ్యుడు, లియో, వాలంటీర్, రక్తదాత, దాతలు, సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ దక్కిన గౌరవమని పేర్కొన్నారు.పాస్ట్ మల్టిపుల్ చైర్మన్ లయన్ ఎస్. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ విజయంతో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ మరింత సేవా స్ఫూర్తితో సమాజాభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ ఆర్. సునీల్ కుమార్, 320ఏ గవర్నర్ లయన్ సురేష్ జగ్నాని, పీడీజీ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి, అధ్యక్షుడు లయన్ గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి లయన్ గంప శ్రీను, కోశాధికారి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, పీఆర్ఓ లయన్ పాషా, జిల్లా క్యాబినెట్ సభ్యులు, పలువురు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.ఫోటో క్యాప్షన్:యశోత్సవ్ జిల్లా అవార్డుల వేడుకలో అత్యుత్తమ క్లబ్గా అవార్డు అందుకుంటున్న లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ప్రతినిధులు.

## తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ

### ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన




లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 6 ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు బీసీ కాలనీలో గురువారం ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిరేఖ, వార్డు కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ హాజరై తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పుట్టిన శిశువుకు తొలి ఆరు నెలల పాటు తల్లి పాలు సంపూర్ణ ఆహారము అని, తల్లిపాల ద్వారా శిశువుకు అవసరమైన పోషకాలు, రోగనిరోధక శక్తి సహజసిద్ధంగా లభిస్తాయని తెలిపారు. శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి తల్లి తప్పనిసరిగా శిశువుకు తల్లిపాలు అందించాలని సూచించారు.అదేవిధంగా గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు బాలామృతం పోషకాహారాన్ని క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. తల్లి, శిశువు ఆరోగ్య పరిరక్షణకు పోషకాహారం, పరిశుభ్రత, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు అవసరమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ అనిత, చంద్రశేఖర్, మరియమ్మ, ఎంపీహెచ్హెచ్ఎస్ అలివేలు, టీచర్ నాజిమా బేగం, ఆశా వర్కర్లు చంద్రకళ, యాదమ్మ తో పాటు గర్భిణీలు, బాలింతలు శైలజ, కవిత, కీర్తన, వనిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.ఫోటో క్యాప్షన్:ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆమనగల్లు 8వ వార్డు బీసీ కాలనీలో గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను నెరవేర్చాలి

### డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి



గండిపేట, ఆగస్టు 6 లోకల్ గైడ్: తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రముఖ విద్యా వేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నార్సింగి సర్కిల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఘనంగా పోచమ్మ బోనాలు



కొత్తూర్ ఆగస్టు 06 (లోకల్ గైడ్) కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గురువారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి.మహిళలు సంప్రదాయబద్ధంగా బోనం అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మధుసూదన్ గౌడ్, కాలనీవాసులు అర్జునయ్య గౌడ్,నరసింహ ముదిరాజ్, మహిళలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

లోకల్ గైడ్
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
ద్విభాషా దినపత్రిక



# పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి: బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్



పెద్దపల్లి, ఆగస్టు, 6: (లోకల్ గైడ్ )తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) రాష్ట్ర అధ్యక్షుడు కుండె గణేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లాలో నిర్వహించనున్న విద్యార్థుల ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెళ్తున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద బీజేవైఎం నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కుండె గణేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు అందాల్సిన రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తమ హక్కులను కోరుతున్న విద్యార్థులను "క్రిమినల్ వేస్ట్"గా అభివర్ణించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారానికి, విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైందని గుర్తు చేసిన ఆయన, విద్యార్థుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా విద్యార్థుల పట్ల అన్యాయం చేశాయని ఆరోపించారు. విద్యార్థులు ఉద్యమాలు చేయకపోయి ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేదే కాదని, ఆ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థుల చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ అఖిల్ కుమార్, ఉప్పు కిరణ్, శివగారి రాజేష్, ఈశన అనేష్, రాజం మహంత్ కృష్ణ, ముస్త్యాల సంతోష్ కుమార్, ఘాతగద్ద రాజ్ కుమార్, బొద్దుపల్లి శ్రీనివాస్, దరుగుల రమేష్, సింధే శివసాయి, రేండ్ల వేణు, మధుకర్, బొమ్మగాని శ్రీరామ్, హర్ష, దువ్వాసి విశాల్, దండ సతీష్, బెల్లాల వంశీ, మనోజ్, వినోద్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిచిన మందడపు శ్రీనివాసరావుకు ఘన సన్మానం

న్యాయ వ్యవస్థలో ప్రజలకు న్యాయం అందేలా కృషి చేయాలి: సిపిఎం నేతలు



ఖమ్మం జిల్లా ప్రతినిధి వైరా , లోకల్ గైడ్ ఆగస్టు 06 తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రముఖ న్యాయవాది, ఐలు రాష్ట్ర నాయకులు, వైరా ఉద్యమ బిడ్డ మందడపు శ్రీనివాసరావును సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం వైరా మిట్టపల్లి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మందడపు శ్రీనివాసరావును శాలువాతో సన్మానించి, పూలదండ వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందడపు శ్రీనివాసరావు విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలతో మమేకమై, ఎస్ఎఫ్ఐలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. విద్యార్థులు, ప్రజల హక్కుల కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, నిర్బంధాలను సైతం ఎదుర్కొన్నారని తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో న్యాయవాద వృత్తిలో కూడా ప్రజల పక్షాన నిలుస్తూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా వైరా ప్రాంతానికి, ఉద్యమ నేపథ్యానికి గౌరవం తీసుకువచ్చారని అన్నారు. న్యాయ వ్యవస్థ ద్వారా పేదలు, బలహీన వర్గాలు, సామాన్య ప్రజలకు న్యాయం అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. మందడపు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో. అమరజీవి బోడెపుడి వెంకటేశ్వరరావు చూపిన మార్గంలో ప్రజలకు న్యాయం అందే విధంగా. ఉద్యమాల సందర్భంగా కార్యకర్తలపై జరిగే దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా చేస్తానని తెలిపారు. అభినందన సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మందడపు శ్రీనివాసరావుకు పూలమాలలు వేసి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు , బండారు రమేష్,తాళ్లపల్లి కృష్ణ, డివిజన్ నాయకులు మచ్చా మణి, బాణాల శ్రీనివాసరావు, చెరుకుమల్లి కుటుంబరావు, తోట నాగేశ్వరరావు న్యాయవాదు భూక్యా నాగేశ్వరరావు,రాజు, కొప్పుల కృష్ణయ్య, వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, బోయినపల్లి శ్రీనివాసరావు, మాంగంటి తిరుమలరావు, తూము సుధాకర్, షేక్ జమాల్ సాహెబ్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, కొంగర సుధాకర్, మల్లెంపాటి రామారావు, బెజవాడ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలి... ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే విధంగా కష్టపడి చదవాలని ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ అన్నారు. హాజీపూర్ మండలం గుడిపేటలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు,వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలని,ప్రభుత్వ సేవలలో అవకాశాలు,పోటీ పరీక్షలకు క్రమశిక్షణతో సన్నద్ధం కావాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసి,క్రీడలలో పాల్గొని విద్యార్థులతో మాట్లాడి వారి భవిష్యత్తు లక్ష్యాల వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ శిరీష,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ జీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ ,జయంతి వేడుకలు ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు06(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుదామని ఓబీసీ నేతలు పిలుపు,ఈ సందర్భంగావిద్యార్థులకు వ్యాసరచన పోటీలు,హనుమకొండ,తెలంగాణ సిద్ధాంతకర్త, తొలి మలిదశ ఉద్యమకారుడు, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్గనైజేషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్(ఓబీసీ ) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హంటర్ రోడ్ లోని మాస్టర్ జీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు...జన్మదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి కూడా మాజీ చైర్మన్,ఓబిసి చైర్మన్ ఎస్ . సుందర్ రాజ్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు......సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమానికి ఒక దశ-దిశ దిక్సూచి సిద్ధాంతకర్త తన జీవితాన్ని ధారబోసి లక్షలాదిమంది ఉద్యమకారులను తయారు చేశారని గుర్తుచేశారు.. ప్రొఫెసర్ జయశంకర్ నీళ్ళు ,నిధులు, నియమాకం పైన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల పట్ల విద్యార్థుల పట్ల రైతాంగం పట్ల విపక్షతను ప్రజలకు చాటి చెప్పి ఉత్తేజపరిచి పోరాటాల వైపు మళ్లించిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు.. జయశంకర్ సార్ జన్మదిన సందర్భంగా ఆయన పుట్టినరోజును తెలంగాణ అస్తిత్వ దినమని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.....ఈ కార్యక్రమంలో జయశంకర్ సార్ కొలీగ్, ఓబీసీ జనరల్ సెక్రెటరీ ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ మాట్లాడుతూ...... తెలంగాణలో ఉన్న ప్రతి ఆర్థిక పరిస్థితి పైన అధ్యయనం చేసి తెలంగాణ రాక ముందుకు టీచర్లకు అధ్యాపకులకు విద్యార్థులకు ప్రవేట్ లో ఉన్న అన్ని సెక్టార్ల ప్రజలకు చైతన్య పరిచిన వ్యక్తి జయశంకర్ అన్నారు....జయశంకర్ సార్ చరిత్ర తెలుసుకుంటే ప్రతి విద్యార్థి విద్యార్థిని, విద్యార్థులు తమ జీవితాలను సక్రమార్గంలో ఉంటారన్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం స్టేట్ అడ్వైజర్ వేణుమాధవ్, గౌడ సంఘం అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, బండా వివేకానందం, తెలంగాణ సమాలోచన అధ్యక్షుడు శ్రీనివాస్, నాగరాజు, రాజ్ కుమార్ , రావుల గుండేటి చక్రపాణి ,అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలపై పోరాటమే కమ్యూనిస్టుల ధ్యేయం

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా సీపీఐ ప్రచార యాత్ర.

సిపిఐ జాతీయ కార్యదర్శిలిపల్లా వెంకట్ రెడ్డి




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతూ, సామాన్య ప్రజలపై ధరల భారం, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, సంక్షేమ పథకాల కోతలతో కేంద్ర ప్రభుత్వం ప్రజల జీవితాలను సంక్షోభంలోకి నెట్టిందని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన సిపిఐ నియోజక వర్గ సమావేశం లో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులను కూడా వ్యాపార వస్తువులుగా మార్చడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు . కార్మికులు, రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, ప్రజల కష్టాలపై లాభాలు ఆర్జించే కార్పొరేట్ అనుకూల విధానాలను సీపీఐ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఒత్తిడి తెచ్చే లక్ష్యంతో ఆగష్టు 6 నుంచి ఆగస్టు 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ పాదయాత్రలను ప్రచార యాత్ర లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, ప్రభుత్వ విద్యా, వైద్య రంగాల బలోపేతం, ఖాళీ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మహిళల భద్రత, కార్మిక--రైతు హక్కుల పరిరక్షణ, రాజ్యాంగం--ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ ప్రచార యాత్రలు సాగుతాయని తెలిపారు. ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటమే కమ్యూనిస్టుల జీవన విధానమని, ప్రజలంతా ఈ ప్రచార ఆందోళన లోభాగస్వాములై ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభం అయిన ప్రచార ఆందోళన నల్లగొండ జిల్లా మునుగోడు లో ప్రారంభమైందని దేవరకొండ నియోజక వర్గంలో 9 వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ ప్రచార కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయటం లో. కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశంలో మార్పు మొదలైందని అన్నారు. విద్యార్థుల,రైతుల ఆందోళనలతో ప్రభుత్వం దిగిరాక తప్పలేదని త్వరలో కేంద్రం లో ప్రభుత్వం మార్పు జరగాలని అన్నారు .ముందుగా ప్రచార జాతా పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది .ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్ బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్ కనకాచారి , దేప సుదర్శన్ రెడ్డి,పోలే వెంకటయ్య, ఏండి మైనుద్దీన్, ఉప్పునూతల వెంకటయ్య, జి వెంకటేశ్వర రెడ్డి, కే జయరాములు, నూనె వెంకటేశ్వర్లు, జే వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అడుగులు... ఆశల వెలుగులు

బౌరంపేట్ సమగ్రాభివృద్ధే లక్ష్యం -- ప్రజల విశ్వాసంతో ముందుకు ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (లోకల్ గైడ్ ప్రతినిధి):అభివృద్ధే రాజకీయాలకు అసలైన కొలమానం.. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజాప్రతినిధి బాధ్యత" అనే నినాదంతో బౌరంపేట్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కే.పీ. వివేకానంద్ నిరంతరం కృషి చేస్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పన నుంచి ప్రజా సంక్షేమ కార్యక్రమాల వరకు ప్రతి అంశంలో ప్రత్యేక దృష్టి సారిస్తూ బౌరంపేట్‌ను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో వేగంగా విస్తరిస్తున్న జనాభాకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు, వీధి దీపాలు, పార్కులు, కమ్యూనిటీ వసతుల కల్పన వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపడుతున్నారు. ముఖ్యంగా ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేసే ప్రధాన రహదారుల నిర్మాణం, విస్తరణ, ఆధునికీకరణకు పెద్దపీట వేస్తూ ట్రాఫిక్ సమస్యలను తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు తరచూ బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ స్థానికులతో సమావేశమవుతున్నారు. తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు వంటి సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నారు. ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో శాఖల మధ్య సమన్వయం కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. బౌరంపేట్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా నిధులను సమీకరించడంతో పాటు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించి అమలుదిశగాముందుకుతీసుకెళ్తున్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి చేరాలనే లక్ష్యంతో ప్రజా అవసరాలకు అనుగుణంగాపనులనుప్రణాళికాబద్ధంగా అమలు చేస్తున్నారు. ప్రజల విశ్వాసమే తనకు అతిపెద్ద బలమని ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ పేర్కొంటూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి మార్గంలో ఎలాంటి ఆటంకాలు వచ్చినా వాటిని అధిగమిస్తూ బౌరంపేట్‌ను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి అడుగులతో ఆశల వెలుగులు నింపుతూ, ప్రజల భాగస్వామ్యంతో బౌరంపేట్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ముందుకు సాగుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. మౌలిక వసతుల విస్తరణ, ప్రజా సేవల మెరుగుదల, సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలతో బౌరంపేట్ ప్రాంతం కొత్త రూపు సంతరించుకుంటోందని వారు అభిప్రాయపడుతున్నారు.

# అంతర్‌రాష్ట్ర వాహన దొంగ అరెస్ట్.. రూ.10 లక్షల విలువైన కార్లు, బైక్ స్వాధీనం

కుకునూర్‌పల్లి పోలీసుల చాకచక్యం.. క్యాబ్ డ్రైవర్లను

మోసం చేసి వాహనాలు దొంగిలిస్తున్న నిందితుడు పట్టివేత



సిద్దిపేట, ఆగస్టు 6(లోకల్ గైడ్):సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కుకునూర్‌పల్లి పోలీసులు అంతర్‌రాష్ట్ర వాహన దొంగను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన రెండు కార్లు, ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పెండ్యాల సుదర్శన్ (32)గా పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు ఒంటరిగా ఉన్న క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లను లక్ష్యంగా చేసుకుని దూర ప్రాంతాలకు వెళ్లాలని చెప్పి వాహనాలను అద్దెకు తీసుకునేవాడు. ప్రయాణంలో భోజనం లేదా విశ్రాంతి పేరుతో నిర్మానుష్య ప్రాంతాల్లో వాహనాన్ని ఆపించి, డ్రైవర్ కారు దిగిన వెంటనే కారుతో పరారయ్యేవాడు. అనంతరం దొంగిలించిన వాహనాలను ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు విక్రయించేవాడని విచారణలో వెల్లడైంది. వికారాబాద్ జిల్లాకు చెందిన ఓలా క్యాబ్ డ్రైవర్ అంగోత్ తుల్జా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుకునూర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏసీపీ నర్సింలు పర్యవేక్షణలో ఎస్ఐ బాలకృష్ణ నేతృత్వంలో సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి కుకునూర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించిన స్విఫ్ట్ డిజైర్ కారు (టూ 34 ఎదీ 7506), ఖమ్మంలో దొంగిలించిన రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ బైక్ (టూ 04 ఖీజీ 6045), ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా సోమందేపల్లి పరిధిలో దొంగిలించిన టోయోటా ఎటియోస్ కారు (ఙూ 31 ఙూ 2556) లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు గతంలో గజ్వేల్, నర్సింగి, ఎస్సార్‌నగర్, చైతన్యపురి, ఖమ్మం, భద్రాచలం, మధురానగర్, మలకపేట, నకిరేకల్ తదితర పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పలు వాహన దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. నిందితుడిని అరెస్ట్ చేసి వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన సీఐ లతీఫ్, ఎస్ఐ బాలకృష్ణ, కానిస్టేబుళ్లు రమేష్, రాజు, శివ, రాజేష్, రత్నాకర్, చంద్రం, ఐటీ కోర్ కానిస్టేబుల్ శ్రీకాంత్‌తో పాటు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు.

# నాపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంత సారంగం

హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు06(లోకల్ గైడ్ న్యూస్)లి:హనుమకొండ,తనపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంత సారంగం అన్నారు. గురువారం ఓ కుటుంబానికి చెందిన ఇద్దరు భార్యాభర్తలు తనపై ఆరోపణలు చేశారని వాళ్లకు ప్రభుత్వం కేటాయించిన భూములు కాకుండా ఎక్కువ మొత్తంలో ఆక్రమించుకొని అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్తో అమ్ముకొని ఇప్పుడు తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ ఎదుగుదలను చూడలేకనే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన వాపోయారు.

# ఆర్ట్ కళాశాలలో గోరింటాకు ప్రాముఖ్యత కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి...వెల్లడి

హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు06(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో "గోరింటాకు ప్రాముఖ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. జ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొని గోరింటాకు భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిందని, సంప్రదాయ విలువలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గోరింటాకు ఆరోగ్యపరంగానూ ప్రయోజనకరమని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉత్సాహంగా గోరింటాకు అలంకరించుకోగా, విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారులు, డాక్టర్ శ్రీదేవి, శ్రీలత, సాంస్కృతిక కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సహారా బాధితులకు పెద్దపల్లి ఎంపి మద్దతు.

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)న్యూఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద సహారా బాధితులు నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గురువారం హాజరై తన సంఘీభావాన్ని ప్రకటించారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది డిపాజిటర్లు,ఏజెంట్లు,మద్దతుదారులు తమ కష్టార్జిత సొమ్మును వెంటనే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తు చేపట్టిన ఈ నిరసనలో ఎంపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులతో మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా తమ సొంత డబ్బు కోసం ఎదురుచూస్తున్న డిపాజిటర్ల సమస్యను పరిష్కరించడం అత్యవసరమని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం,సంబంధిత అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల కష్టార్జిత సొమ్ము వారికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని,బాధితుల ఆవేదనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆయన కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని,అన్యాయానికి గురైన ప్రతి వర్గానికి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని ఎంపి పేర్కొన్నారు. ఈ నిరసనలో ఎంపి పాల్గొనడంతో సహారా బాధితులకు మరింత ధైర్యం,నమ్మకాన్ని కల్పించిందని నిరసనకారులు అభిప్రాయపడ్డారు.

# నిండుకొంటున్న శ్రీ రామ సాగర్ ప్రాజెక్టు ఖరీఫ్ పంటల సాగుకై చిగురిస్తున్న ఆయకట్టు రైతుల ఆశలు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగష్టు 06: నిజామాబాదు జిల్లాకు జీవనాడి అయిన శ్రీరాంసాగర్? ప్రాజెక్టులో నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది. దింతో ఖరీఫ్?లో పంటల సాగుకై ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎగువ కురుస్తున్న వర్షాలతో జలాశయంలో నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతోంది.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో మెండోరా మండలం లోని పోచంపాడ్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. గురువారం ఉదయం 9 గంటల సమయానికి ప్రాజెక్టులోకి 21,438 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు అవుతున్నట్లు అధికారులు తెలిపారు. మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నుంచి వరద నీరు విడుదల కావడంతో పాటు విష్ణుపురి, బాలేగావ్ ప్రాజెక్టులు దాదాపు 99 శాతం నిండిన నేపథ్యంలో శ్రీరాంసాగర్‌కు వరద కొనసాగుతోంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 1,091 అడుగులు, పూర్తి సామర్థ్యం 80.50 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 1,077.30 అడుగుల వద్ద 38.41 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు నీటిని వదులుతున్నారు. ఆవిరి రూపంలో 443 క్యూసెక్కులు పోతుంది. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతుండటంతో ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతుండగా, శ్రీరాంసాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు ఖరీఫ్ సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పెండింగ్ ఫైళ్ల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా




మహబూబ్ నగర్ ఆగస్టు 6 (లోకల్ గైడ్ ప్రతినిధి) జీవి గౌడ్‌కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, ప్రజావాణి దరఖాస్తులు, ఆర్‌టీఐ దరఖాస్తులు, కోర్టు కేసుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఇతర కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఉద్యోగి తనకు అప్పగించిన బాధ్యతలను నిబంధనలకు అనుగుణంగా పూర్తి బాధ్యతతో నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. ఫైళ్లను పరిశీలించే సమయంలో సంబంధిత చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, న్యాయస్థానాల తీర్పులు, నిబంధనలను పూర్తిగా అధ్యయనం చేసి స్పష్టమైన అభిప్రాయంతో ఫైల్‌ను సమర్పించాలని చెప్పారు. సందేహాలు ఉంటే సంబంధిత అధికారులతో లేదా తనతో చర్చించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఉద్యోగులు కాత్యలయం పనివేళల్లో సమయ పాలన పాటించాలని , బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని అన్ని సెక్షన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేస్తానని హెచ్చరించారు.ప్రతి సెక్షన్ ఉద్యోగి తన శాఖకు సంబంధించిన చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు, తాజా మార్గదర్శకాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఫైళ్ళను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.పాత దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా కొత్త ఫైళ్లను ముందుగా పరిష్కరించడం సరికాదని పేర్కొన్న కలెక్టర్, ముందుగా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను స్వయంగా గుర్తించి పరిష్కారానికి చొరవ చూపే ఉద్యోగులను తాను గమనిస్తున్నానని తెలిపారు. కలెక్టరేట్‌కు ఉద్యోగులే వెన్నెముక అని, వారు సమర్థవంతంగా పనిచేస్తేనే కార్యాలయానికి మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు.

**- ప్రజావాణి**

**దరఖాస్తుల పై సమీక్ష**

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించి దరఖాస్తుదారులకు త్వరగా సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. వా.తహసీల్దార్ లేదా ఇతర శాఖలకు పంపాల్సిన దరఖాస్తులను వెంటనే ఫార్వర్డ్ చేయాలని చెప్పారు. అలాగే ఆర్‌టీఐ దరఖాస్తుల పరిష్కారంలో కూడా ఎలాంటి జాప్యం ఉండరాదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ ప్రతివాదిగా ఉన్న కోర్టు కేసుల్లో సంబంధిత శాఖలు వెంటనే కౌంటర్ దాఖలు చేసి దాని ప్రతిని సంబంధిత సెక్షన్‌కు అందజేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌ను ఏదైనా కేసులో పార్టీగా చేర్చిన వెంటనే ఆ విషయాన్ని పరిపాలన అధికారికి తెలియజేయాలని, కోర్టులో దాఖలు చేసిన అన్ని పత్రాల ప్రతులను సంబంధిత సెక్షన్‌లో రికార్డుగా భద్రపరచాలని సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల, పరిపాలన అధికారి సువర్ణ రాజు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్‌కు ఘన నివాళి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్‌తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాంతం ఉద్యమించిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే జయశంకర్ తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో విస్తరించారని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు.తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. జయశంకర్ చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులర్పించారు.

## రూ.90 లక్షల మోసం చేసిన మహిళా పై కేసు నమోదు




గండిపేట, ఆగస్టు 6 (లోకల్ గైడ్): పెట్టుబడి పై అధిక లాభాలు వస్తాయని నమ్మించి రూ. 90 లక్షల తీసుకొని తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడిన మహిళాపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శంకర్పల్లి మండలం మోకిలా గ్రామానికి చెందిన చింతపల్లి రాణి గృహిణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తిరుమల హిల్స్ మణికొండ కు చెందిన పట్లోళ్ల రూపా రెడ్డి 2021 లో పరిచయం అయ్యారని, అత్యవసర అవసరాల కోసం డబ్బు కావాలని చెప్పడంతో విడతల వారీగా మొత్తం రూ. 90 లక్షలు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనేకసార్లు డబ్బు తిరిగి ఇవ్వాలని కోరగా మొదట బాండ్ రాసి ఇచ్చి, అనంతరం రూ.1 కోటి చెక్కు ఇచ్చారని అయితే ఆ బ్యాంకులో తగినంత నిధులు లేకపోవడంతో చెక్ బౌన్స్ అయిందని ఫిర్యాదుదారులు తెలిపారు. అనంతరం మరో రెండు చెక్కులు ఇచ్చిన వాటికి నగదు మార్చుకోవద్దని కోరుతూ రూపా రెడ్డి తప్పించుకుంటూ వచ్చారని ఆమె ఆరోపించారు. ఈ ఏడాది ఆగస్టు 5వ తేదీన డబ్బు కోసం రూపా రెడ్డి నివాసానికి వెళ్లక, డబ్బు ఇవ్వడానికి నిరాకరించడం కాకుండా దుర్భాషలాడి బెదిరింపులకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఆధారంగా నార్సింగి పోలీసులు ( బిఎన్ఎస్ ) సెక్షన్లు 316 (2), 318(4) 351 (2) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గిరిజన హక్కుల పరిరక్షణపై విద్యార్థులకు న్యాయ అవగాహన సదస్సు

చట్టాలపై అవగాహనతో బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి -- అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. తరణి




సిద్దిపేట, ఆగస్టు 6(లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ జి. సుదర్శన్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేటలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ (బాలుర)లో నాల్స (ప్రొటెక్షన్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ ఆఫ్ ట్రైబల్ రైట్స్) స్కీం--2015పై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి. తరణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం షెడ్యూల్డ్ కులాలు (ఎస్‌సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్‌టీ) ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రత్యేక రక్షణలు కల్పించిందని తెలిపారు. విద్యార్థులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలని, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో న్యాయం, సమానత్వం, సామాజిక సామరస్యాన్ని బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు.విద్యనే ఆయుధంగా చేసుకొని వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధికి కృషి చేయాలని, చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లి చదువుకోవాలని, చదువుకు దూరంగా ఉన్న పిల్లలను కూడా విద్యాభ్యాసంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రమేష్‌బాబు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం. రవికుమార్, సిద్దిపేట--2 టౌన్ సీఐ ఎం. మురళి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ సాజిద్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత నాయకుడిని విమర్శించడం సిగ్గు చేటు.... బిఆర్ఎస్వి జిల్లా మాజీ అధ్యక్షులు బడికెల శ్రావణ్...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ మనకు కల్పించిన వరం ప్రశ్నించే నైతిక హక్కు అని అది మరవకుండా ఏది పడితే అది మాట్లాడకు అని కాంగ్రెస్ నాయకులు పైడిమల్ల నర్సింగ్ కు బిఆర్ఎస్వీ జిల్లా మాజీ అధ్యక్షులు,బిఆర్ఎస్ యువ నాయకులు బడికెల శ్రావణ్,కిరణ్ కుమార్ లు హితవు పలికారు.గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని,నిన్ను చూస్తే దళిత సమాజం సిగ్గు పడుతుందని పేర్కొన్నారు.డాక్టర్ రాజా రమేష్ ఒక వైద్యునిగా వైద్య సేవలు అందిస్తు,అదేవిధంగా ప్రజా సేవ చేస్తు అందరి మన్ననలు పొంది సింగరేణిలో వైద్య వృత్తికి రాజీనామా చేసి ప్రజల కోసం ప్రజాక్షేత్రంలో ముందుకు పోతున్న వేళ నీలాంటి వాళ్ళు ధో నంబర్ దందా చేసుకుంటు,భూ పంచాయతీలు చేస్తు,అనేక మంది అమాయక ప్రజలను బెదిరించి భయబ్రాంతులకు గురిచేసి సంపాదిస్తు,పలు నేరాలలో రోజు పోలీసు స్టేషన్ కు వెళ్ళి సంతకాలు చేసే మీరు మా పార్టీ నాయకులు డాక్టర్ రాజా రమేష్ విమర్శించడం సిగ్గు చేటు అని,దయ్యాలు వేదాలు అల్లినట్లు ఉందని ఎద్దేవ చేశారు.మీరు ఏమి మాట్లాడినా ప్రజలకు మీ గురించి, మీ చేష్టల గురించి,మీ తెల్ల బట్టల వెనుక ఉన్న నేర చరిత్ర గురించి తెలుసునని అన్నారు.ఈరోజు నువ్వు బట్టలు వేసుకొని తిరుగుతున్నావంటే అది మా పార్టీ నాయకులు పెట్టిన బిక్ష అని మర్చిపోవద్దు అని,ఒక దళిత నాయకుడి హోదాలో మాట్లాడి ఇంకో దళిత నాయకుడిని విమర్శించకు అని అన్నారు.మరోసారి ఇలా మాట్లాడితే నీకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు జిలకర మహేష్,కిరణ్ కుమార్,జాడి మహేష్,కొండ కుమార్,శ్రీకాంత్,శివ,మణి,కంది క్రాంతి,సాయి దేవి,మణి కుమార్,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మూడుతరాల ఉద్యమానికి వంతెన ప్రొ:జయశంకర్ ఐ ఏ ఎల్ జిల్లా అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.తెలంగాణ స్వీయ అస్తిత్వం కోసం, ప్రజాస్వామ్య పరివర్తన కోసం కన్నీళ్లు, రక్తం కలగలిసిన అసంఖ్యాక బలిదానాలను చేసిందని.ఈ క్రమంలోనే తన స్వీయ జీవితాన్ని ఉద్యమానికి అంకితం చేసి, మూడు తరాల ఉద్యమానికి వంతెనగా మారి తెలంగాణ లక్ష్యాన్ని తీరం చేర్చిన వైతాళికుడు ఆచార్య జయశంకర్ అని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షులు కట్టా అనంతరెడ్డి అన్నారు.ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా బార్ హాల్లో ఐ ఏ ఎల్ ఆధ్వర్యంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కట్టా అనంతరెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజాస్వామిక స్వేచ్ఛ సాధించుకుంటారని, తెలంగాణ చారిత్రక స్ఫూర్తి పునాదిగా అధికారాన్ని ప్రజలు నియంత్రిస్తారని ఆయన విశ్వసించారన్నారు.విద్యావంతులు మౌనంగా ఉంటే భవిష్యత్తు సమాజాన్ని కాపాడలేమని, గతంలో చేసిన త్యాగాలకు విలువ ఉండదని, ఉద్యమ విలువలకు సమాజంలో స్థానం ఉండదన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా చైతన్యవంతమైన పౌర సమాజం తెలంగాణలో ఎల్లకాలం ఉండాలని ఆయన ఆకాంక్షించారు అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం ప్రజల పక్షాన నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.మరోవైపు బహుళత్వ భారతదేశాన్ని అసహన సమాజంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని,దేశ సంపదలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరచడం వంటి పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఉద్యమ ఆకాంక్షలను కాపాడేందుకు సంఘటిత ప్రజా ఉద్యమాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఏ ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేపల్లి ఆదిరెడ్డి, రాష్ట్ర నాయకులు మునగాల నారాయణరావు, గుండె వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, పందుల సైదులు, బరిగల వెంకటేశ్వర్లు,న్యాయవాదులు అనంతుల శంకరయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహణ...



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్.తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త, ఉద్యమకారుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు ప్రొఫెసర్ జయశంకర్ గాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ గారని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రాంతీయ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ప్రజాసేవలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆయన విలువలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఏ.ఓ శివ ప్రసాద్,ఎస్బి డివిస్పీ మల్లారెడ్డి, ఏ.ఆర్ డివిస్పీ శ్రీనివాసులు, సీఐ లు,ఆర్.ఐ లు , మినిస్టీరియల్ సిబ్బంది,మహిళా పోలీసు సిబ్బంది,మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ గారికి ఘన నివాళులర్పించారు.

## తెలంగాణ సాధనకు ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ఆగస్టు 6 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని శాస్త్రీయంగా, చారిత్రకంగా దేశానికి చాటిచెప్పి, ఉద్యమానికి భావజాలాన్ని అందించిన గొప్ప విద్యావేత్త, మేధావి, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ఆచార్య జయశంకర్ చేసిన సేవలు, త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ అన్నారు. సమాజ అభ్యున్నతి, ప్రాంతీయ సమాన అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం పాటుపడ్డారని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జిల్లా రెవెన్యూ అధికారి నిర్మలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

## తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ -- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆచార్య జయశంకర్ పాత్ర చిరస్మరణీయమన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఉద్యమానికి మార్గదర్శకుడిగా, సలహాదారుడిగా విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచి రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేశారని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలపై పోరాటం చేసి తెలంగాణ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తిగా ఆయన నిలిచారని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. అధ్యాపకుడిగా అనేక మంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ వృత్తిపట్ల నిబద్ధత, సమాజం పట్ల బాధ్యత, తెలంగాణ పట్ల అంకితభావాన్ని పెంపొందించారని కలెక్టర్ అన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.చదువు ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చే శక్తి కలిగిన సాధనమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను పొందేలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పాఠశాలల వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్య అనేది కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా జ్ఞానం, విలువలు, క్రమశిక్షణ, మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించే సాధనంగా ఉండాలని పేర్కొన్నారు. పిల్లలు తమ ఆశయాలను సాకారం చేసుకునేలా వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రతి చిన్నారి విద్యాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీసీ ఫ్రంట్ చైర్మన్ జి.మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చేసిన త్యాగాలు, సేవలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో చైతన్యపరిచి రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా ఆయన చేసిన కృషి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి కేశురాం, వెనుకబడిన సంఘాల నాయకులు మల్లేష్ యాదవ్, కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, జిల్లా సంక్షేమ అధికారి శాంతిశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలనలో ఆవిష్కరణలతో నాణ్యత పెంచాలి: కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 6:దైనందిన విధుల్లో ఎదురయ్యే సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలను అన్వేషిస్తూ, సృజనాత్మక ఆలోచనలతో పాలనలో నాణ్యతను పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో అధికారులకు ప్రత్యేక సామర్థ్య పెంపు వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ అధికారులు సాంకేతిక ఆవిష్కరణలపై అవగాహన పెంచుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించే సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా మార్చడానికి నూతన ఆలోచనలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రతి శాఖలోనూ సమస్యల పరిష్కారానికి వినూత్న మార్గాలను అన్వేషించాలని, తద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా టిజిఐసి ప్రతినిధులు వేర్వేరు రంగాల్లో సాధించిన నూతన ఆవిష్కరణలు, వినూత్న పనితీరు విధానాలను ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో జడ్పీ సీఈఓ రవి, డిఆర్‌డిఓ రవీందర్, డిపిఓ రమేష్, టీ-హబ్ మేనేజర్ అంకిత, జిల్లా కోఆర్డినేటర్ నిఖిని వర్మ, ఈడిఎం రవి, టీ-వర్క్స్ అసోసియేట్ అరవింద్, జైకా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఝాన్సీ, అగ్‌హబ్ మేనేజర్ ముకేశ్, టీజీఐసీ కమ్యూనికేషన్స్ లీడ్ సాహిల్, గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్ లీడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.c

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ 3వ వర్ధంతి.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)విప్లవ సాంస్కృతిక యుద్ధనౌక గద్దర్ 3వ వర్ధంతి వేడుకలను ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు తన గాంభీరమైన గలంతో తెలంగాణ ఉద్యమానికి వెన్ను తట్టి పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణమా అంటు ఉత్తేజవంతంగా యువతరాన్ని కదిలించిన ఆయన లేని లోటు సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నీరటి రాజన్న,టి మనీ రాం సింగ్,ఎండి చాంద్ పాషా,మేకల పోచమల్లు,శంకర్,అంబాల మహేందర్,సుకుమార్,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

### తంగడపల్లి లో ఘనంగా జయశంకర్ సారు జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆగస్టు 6, (లోకల్ గైడ్):తెలంగాణ ఉద్యమ నేతగా తెలంగాణ ఉద్యమంలో నీళ్లు- నిధులు- నియామకా లలో తెలంగాణ నష్టపోయిందని పలు సమావేశాల్లో తన గొంతుకను వినిపించిన తెలంగాణ సిద్ధాంతకర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సారు 92వ జయంతి వేడుకలను చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి లో మాజీ సర్పంచ్ దయాకర్ చారి ఆధ్వర్యంలో జయశంకర్ సారు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, గడ్డం ఇందిరా రాజరత్నం, అరిగే కిష్టయ్య, బొడ్డు ముత్యం, జిట్ట శివకృష్ణ , రావులమ్మత్యాలు, ఊదరి శ్యాం సుందర్, కిషోర్ ,అస్లం నిమ్మల అచ్చయ్య, వీరమల్ల నర్మదా , కొయ్యడ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్: తెలంగాణ ఏర్పాటే తన జీవిత లక్ష్యంగా కృషిచేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్యార్థి దశ నుంచి తుదిశ్వాస విడిచే వరకు తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లో నింపి, రాష్ట్ర ఆవశ్యకతపై అవగాహన కల్పించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరడంలో కీలక పాత్ర పోషించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ ముందువరుసలో ఉంటారని తెలిపారు. ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కోసమే పుట్టిన వ్యక్తి అని, విద్యార్థి దశ నుంచే కాకుండా పదవీ విరమణ అనంతరం కూడా తెలంగాణ కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించి, ప్రత్యేక రాష్ట్రం సాధించాల్సిన అవసరాన్ని తెలియజేశారని పేర్కొన్నారు. శ్రీకాంత్ చారి వంటి అమరుల బలిదానాలు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి మహనీయుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 70 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని, మరో 7 వేల పోలీసు ఉద్యోగాలను భర్తీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. త్వరలో స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీలు, న్యాక్ సెంటర్ల ద్వారా మరింత మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. నల్లగొండ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా ఏర్పడిన తర్వాత సుమారు రూ.2 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, అవన్నీ పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఆగిపోయిన ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు తిరిగి కొనసాగుతున్నాయని, ఇప్పటికే 700 మీటర్ల పనులు పూర్తయ్యాయని తెలిపారు. 2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసి దేవరకొండ నుంచి బ్రాహ్మణవెల్లెముల వరకు అన్ని ప్రాంతాలకు సాగునీరు అందిస్తామని, నల్లగొండ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఎంతటి కరువు పరిస్థితులు వచ్చినా శ్రీశైలం జలాశయంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ ద్వారా పంటలకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఎస్‌-ఎల్‌బీసీతో పాటు పాలమూరు-రంగారెడ్డి, ఇతర సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి తెలంగాణను సస్యశ్యామలం చేసినప్పుడే ప్రొఫెసర్ జయశంకర్ ఆత్మకు శాంతి చేకూరుతుందని అన్నారు. ప్రపంచం ఉన్నంతకాలం ప్రొఫెసర్ జయశంకర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి తెలిపారు. అనంతరం గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని మంత్రి మాట్లాడుతూ తెలంగాణ కోసం కృషి చేసిన ప్రముఖుల్లో గద్దర్ ఒకరని, తన పాటల ద్వారా తెలంగాణలో ఊరూరా తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి ప్రజల నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 06( లోకల్ గైడ్ తెలంగాణ) తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.?ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ “తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని, మేధస్సును పూర్తిగా అంకితం చేసిన మహానీయుడు ప్రొఫెసర్ జయశంకర్. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ప్రత్యేక రాష్ట్ర డిమాండ్‌ను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రాంతీయ అసమానతలపై ఆయన చేసిన అధ్యయనం, సుదీర్ఘ పోరాటం రాష్ట్ర ఆవిర్భావానికి దిక్సూచిగా నిలిచాయి. చివరి శ్వాస వరకు తెలంగాణ సమాజ సంక్షేమం కోసమే తపించిన ఆయన నిరాడంబరత, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం” అని కొనియాడారు.కళాశాల ఎన్ఎస్ఎస్ (న్ స్ స్) ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ “జయశంకర్ సార్ ఆశయాలను, విలువలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి. ఆయన ఆకాంక్షించిన సమగ్ర, అభివృద్ధి చెందిన తెలంగాణ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఎల్. దేవేందర్, అరుణ, సునీల్, గణేష్, రమేష్, అర్జున్, విక్రమాదిత్య, రాజశేఖర్, రాజేందర్, వంశీకృష్ణలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

### - మహబూబ్నగర్ కార్పొరేషన్ 41 డివిజన్లో తల్లిపాల వారోత్సవాలు

- కార్యక్రమానికి హాజరైన కార్పొరేటర్ పూజిత బెనహర్



మహబూబ్నగర్ ఆగస్టు 6 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ అర్బన్ పరిధిలోని 40వ డివిజన్ లో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ సి.బి. పూజిత ముఖ్య అతిథిగా విచ్చేసి,తల్లిపాల ప్రాముఖ్యత,శిశు ఆరోగ్యం, పోషకాహారం యొక్క అవసరాన్ని వివరించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ రూపా,సూపర్వైజర్లు ప్రసన్న, రాధిక,హెల్త్ సూపర్వైజర్ సుశీల, ఏఎన్ఎం అంజమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.అలాగే అంగన్‌వాడీ టీచర్లు కళారంజని,పద్మ, సువర్ణ,లలిత,వీణ, ప్రమీల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు, స్థానిక మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారాన్ని అందించారు.

# జోహార్ జయశంకర్ సార్.. తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళులు

ఆమనగల్లు లో, ఘనంగా 92వ జయంతి వేడుకలు -- ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకుల నివాళులు --

జయశంకర్ ఆశయాలే తెలంగాణకు దిక్సూచి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ఆమనగల్, ఆగస్టు 6 తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహనీయుడు, తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మేధో నాయకత్వం వహించిన ప్రొఫెసర్ కె. జయశంకర్ సార్ 92వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఆమనగల్లు, ప్రాంతాల్లో ఘనంగా నివాళుల కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తెలంగాణ ఉద్యమకారులు ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి సేవలను స్మరించారు. జయశంకర్ సార్ ఆశయాలను భావితరాలకు చేర్చుతూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.జయశంకర్ ఆశయాలే తెలంగాణకు మార్గదర్శకం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన అందించిన సిద్ధాంత బలం, మేధో నాయకత్వం, త్యాగం చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడిగా ఆయన సేవలను కొనియాడుతూ, జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం, సమాన అభివృద్ధి, సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన చూపిన మార్గమే తెలంగాణ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.జయశంకర్ ఆశయాలు చిరస్థాయిగా నిలవాలి : మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్కల్వకుర్తి లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక ప్రొఫెసర్ జయశంకర్ సార్ మేధస్సు, దూరదృష్టి, ఉద్యమ స్ఫూర్తి కీలక పాత్ర పోషించాయని అన్నారు. తెలంగాణ అస్తిత్వాన్ని అక్షరాల్లో ఆవిష్కరించిన మహనీయుడిగా, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతకర్తగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. జయశంకర్ సార్ చూపిన మార్గంలో ప్రజాసేవ చేస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.జయశంకర్ రాష్ట్ర సాధనకు మేధోబలం అందించారు : సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అవసరమైన సామాజిక, మేధో, రాజకీయ చైతన్యాన్ని నిర్మించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం అంకితభావంతో పనిచేసిన సిద్ధాంతకర్తగా ఆయన సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ సాధన కోసం వ్యక్తిగత జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిగా ఆయనను కొనియాడారు.తహసీల్దార్ కార్యాలయంలో అధికారుల నివాళులుఆమనగల్లు మండల తహసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ సార్ 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన త్యాగాలు, అందించిన సిద్ధాంతాలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వినోద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్, ఏఎస్ఓ శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ నర్సింగ్ యాదవ్, గ్రామ పరిపాలన అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలుఆమనగల్లు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో కూడా జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, తెలంగాణ భావజాల వ్యాప్తికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయన అందించిన సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులు,మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్,మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ టి. గీత ఆచారి, కౌన్సిలర్ పాపిశెట్టి రాము, సునీత ప్రశాంత్, అనూష శ్రీశైలం, పావడె రామకృష్ణ, ఎన్. జగన్, ఎం. వెంకటయ్య, రమేష్తో పాటు మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొని జయశంకర్ సార్‌కు ఘన నివాళులర్పించారు.ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ నాయకుల నివాళులు ఆమనగల్లు ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, తెలంగాణ ఉద్యమకారులు పరమేష్, కోనాపూర్ వెంకటేష్, కాలే మల్లయ్య, అలీం, నాజర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. జయశంకర్ సార్ రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.

## లయన్ జి. చెన్నకిషన్ రెడ్డికి ‘జీవన సాఫల్య పురస్కారం’

**లయన్స్ ఉద్యమానికి విశిష్ట సేవలకు అత్యున్నత గౌరవం -- సేవా ప్రస్థానానికి అరుదైన గుర్తింపు**




లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 6 లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్--320ఏ మాజీ జిల్లా గవర్నర్, ప్రముఖ సేవామూర్తి లయన్ గంగాపురం చెన్నకిషన్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక ‘లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు’ (జీవన సాఫల్య పురస్కారం) ప్రదానం చేశారు. సికింద్రాబాద్‌లో జరిగిన జిల్లా వార్షిక అవార్డుల వేడుక “యశోత్సవ్” లో జిల్లా గవర్నర్ లయన్ డా. జి. మహేంద్రకుమార్ రెడ్డి ఈ పురస్కారాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ మాట్లాడుతూ, 2007--08 సంవత్సరంలో జిల్లా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన చెన్నకిషన్ రెడ్డి నాయకత్వంలో జిల్లా అన్ని రంగాల్లో విశేష పురోగతి సాధించిందన్నారు. సభ్యత్వ విస్తరణ, ఎల్‌సీఐఎఫ్ విరాళాల సేకరణ, సేవా కార్యక్రమాల అమలులో ఆయన తీసుకొచ్చిన మార్పులు లయన్స్ ఉద్యమానికి కొత్త దిశను చూపాయని కొనియాడారు.ఇరవై సంవత్సరాల తర్వాత కూడా మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా యువ సభ్యులను లయన్స్ ఉద్యమంలోకి తీసుకువచ్చి, వారిని నాయకత్వ స్థానాలకు తీర్చిదిద్దుతూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆయన సేవలను గుర్తిస్తూ జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేయడం సముచితమని పేర్కొన్నారు.చెన్నకిషన్ రెడ్డి సేవా ప్రస్థానంలో కడ్తాల్ మండల కేంద్రంలో లయన్స్ ఐ హాస్పిటల్ నిర్మాణం కోసం అత్యంత విలువైన ఒక ఎకరం భూమిని లయన్స్ ఇంటర్నేషనల్ కు విరాళంగా ఇవ్వడం విశేషమని తెలిపారు. అనంతరం కంటి ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేసి, నేడు వేలాది పేదలకు నాణ్యమైన నేత్ర వైద్య సేవలు అందేలా చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అలాగే ‘మీల్స్ ఆన్ వీల్స్’ వాహనం ద్వారా నిరుపేదలకు ఉచిత భోజన పంపిణీ, ప్రతి వేసవిలో వంద రోజుల పాటు రాగిజావ పంపిణీ, ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, కంటి పరీక్షలు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.లయన్స్ ఉద్యమంలో తనదైన ముద్ర వేసి గ్రామీణ క్లబ్బులను బలోపేతం చేయడంతో పాటు సేవా కార్యక్రమాలకు నిరంతరం మార్గదర్శకత్వం వహిస్తున్న చెన్నకిషన్ రెడ్డి సేవలు భావితరాలకు ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య, ట్రెజరర్ బి.ఆర్. రాంరెడ్డి, ప్రోగ్రామ్ చైర్మన్ హకీమ్ విశ్వప్రసాద్, వైస్ చైర్మన్ యాదయ్య గౌడ్, పీఆర్ఓ ఎం.ఏ. పాషా, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ అధ్యక్షుడు లయన్ కె. గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి లయన్ గంప శ్రీను, కోశాధికారి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆమనగల్లు లయన్స్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎసిపి కార్యాలయంలో పోలీస్ కమిషనర్ వార్షిక తనిఖీలు.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంచిర్యాల జోన్‌లోని బెల్లంపల్లి సబ్ డివిజనల్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎసిపి కిరణ్ కుమార్ పోలీస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలకగా,సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.అనంతరం పోలీస్ కమిషనర్ ఎసిపి కార్యాలయ ఆవరణను పరిశీలించి,రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.డివిజన్ పరిధిలో దర్యాప్తులో ఉన్న కేసులు,వాటి పురోగతి,నిందితుల అరెస్టులు,ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల స్థితిగతులు,పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి,ఆలస్యానికి గల కారణాలను ఎసిపిని అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసులను నాణ్యతతో కూడిన దర్యాప్తు నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతు ప్రజల్లో పోలీసుల ఉనికి స్పష్టంగా కనిపించేలా విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని,నేరాల నియంత్రణకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రౌడీషీటర్లు,హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.సివిల్ భూ వివాదాల్లో పోలీసులు అనవసర జోక్యం చేసుకోకుండా చట్టపరమైన విధానాల ప్రకారమే వ్యవహరించాలని,రౌడీయిజం,దౌర్జన్యాలకు పాల్పడే వారిపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పోలీసు అధికారులు,సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే చర్యలు చేపట్టాలని సూచించారు.సిబ్బందికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అనంతరం పోలీస్ కమిషనర్ పోలీసు అధికారులతో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్,బెల్లంపల్లి సిఐలు కే శ్రీనివాసరావు సిహెచ్ హనోక్,దేవయ్య,రమేష్ ఎస్ఐలు రామకృష్ణ,తిరుపతి,గంగారం,ఆంజనేయులు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన నాటక ప్రదర్శనలు...



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మందమరి ఏరియా బెల్లంపల్లి పట్టణంలోని కళావేదికలో సింగరేణి ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతనఅభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రదర్శించిన సంఘం శరణం గచ్చామి,సత్యశోధన జ్యోతిబాపూలే జీవిత చరిత్ర నాటక ప్రదర్శన ప్రేక్షకులను అలరించింది.ఈ నాటక ప్రదర్శన ప్రేక్షకులను అలరించాయి.మందమర్రి ఏరియా డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి నాటికను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి,బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్,సీనియర్ పిఓలు కార్తీక్,సత్యనారాయణ,కాసిపేట వెల్ఫేర్ ఆఫీసర్ జీష,శాంతిఖని వెల్ఫేర్ ఆఫీసర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తెలంగాణ సంకల్ప సభని విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకునికి కృతజ్ఞతలు.

శేరిలింగంపల్లి నుండి 1000 మందితో భారీ ర్యాలీ.

టీ ఆర్ ఎస్ ఇంచార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్.




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, (ఆగష్టు 06 )శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత తలపెట్టిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ కార్యక్రమం ను ఆగస్టు 6న ఈ రోజు రంగారెడ్డి జిల్లా లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ రోజు జరిగిన సభకు శేరిలింగంపల్లి నుండి 1000 మంది టీ ఆర్ ఎస్ నాయకులు ర్యాలీ గా వెళ్లి సభను విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత కవితక్క మాట్లాడుతూ బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనార్టీలకు అగ్రవర్ణాల పేదలకు నిజమైన సామాజిక తెలంగాణ సాధ్యపడాలంటే అది టీ ఆర్ ఎస్ పార్టీ తోనే సాధ్యం అని కల్వకుంట్ల కవిత చెప్పడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను, మహిళలను, నిరుద్యోగ యువతను, రైతులను హక్కున చేర్చుకొని కల్వకుంట్ల కవిత కాపాడుకుంటుందని కవితక్క చెప్పడం జరిగింది . తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ఏం మార్పు వచ్చిందని, సకల జనులంతా ఏమి కోల్పోయారని , ఏం చేస్తే స్వరాష్ట్ర స్వచ్ఛమైన పాలనలో సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు వస్తాయని తెలిపేందుకే ఈ సభ కార్యక్రమం అని కవితక్క తెలియచేసారు. అదేవిధంగా స్వాతంత్రం వచ్చి నేటికి 80 ఏళ్లు పూర్తయిన విద్య, వైద్యం వ్యాపారం గానే కొనసాగుతుంది, రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఒక్క నోటిఫికేషన్ లేకుండా శాపంగా మారింది, తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ హక్కుల కోసం కొట్లాడేందుకు ప్రభుత్వంపై పోరాడేందుకు ఈ సామజిక న్యాయం సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు. గ్రామ గ్రామాన మరియు ట్యాంకు బండ్ దగ్గర జయ శంకర్ సార్ విగ్రహం పెట్టాలని మరియు ప్రతి జిల్లాలో సామజిక న్యాయ తెలంగాణ గురించి మీటింగ్ పెట్టి అందరికి తెలియచేయాలనీ కవితక్క చెప్పడం జరిగింది. సంక్రాంతి తర్వాత వేల మంది కార్యకర్తలతో సామజిక న్యాయం కోసం ఢిల్లీ కి వెళ్లాలని ఈ సందర్బంగా కవితక్క పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ టీ ఆర్ ఎస్ నాయకులు అస్లాం, దయానంద్,కుమార్, విష్ణు,మురుగేసన్,ప్రవీణ్, సూర్యప్రకాష్ , యాదగిరి, రాంభూపాల్ రెడ్డి,స్వామి గౌడ్, వలి,చందు, అసిఫ్, లక్ష్మి, మాధవి మరియు నాయకులు 1000 మంది వరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పాల్గొన్నారు. ఈ సందర్బంగా సభను విజయవంతం చేసిన ప్రతి టీ ఆర్ ఎస్ నాయకులుకు మరియు కార్యకర్తలకు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియచేసారు.

# కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు. శేరిలింగంపల్లి కాంగ్రెస్‌కు బిగ్ షాక్. బీ ఆర్ ఎస్ నాయకులు పొట్ట నరేందర్ యాదవ్.





లోకల్ గైడ్ శేరిలింగంపల్లి, (ఆగష్టు 06 )శేరిలింగంపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో భారీ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీస్సులతో, బీఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ యువ నాయకులు శ్రీకాంత్, డీజే నాని, సాయి, సచిన్, ఎన్ఎస్‌యూఐ నాయకులు నితిన్, రోహిత్‌తో పాటు ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ నాయకులు సాధ, శ్రేయ, మానస, నఫీసా భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ స్వయంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అందరూ ఐక్యంగా పనిచేసి క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ సమక్షంలో జరిగిన ఈ భారీ చేరికలతో శేరిలింగంపల్లిలో గులాబీ దళం మరింత బలపడగా, కాంగ్రెస్ శిబిరంలో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి.

# గద్దర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి శత జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




లోకల్ గైడ్ఆమనగల్లు, ఆగస్టు 6: మహాకవి, ప్రజా గాయకుడు, విప్లవ సాంస్కృతిక ఉద్యమకారుడు గద్దర్ శత జయంతి వేడుకలు గురువారం ఆమనగల్లు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గద్దర్ తన పాటలు, కవిత్వం ద్వారా అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి సామాజిక న్యాయం, సమానత్వం, మానవ విలువల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. తన కళారూపాల ద్వారా ప్రజల సమస్యలను దేశవ్యాప్తంగా చాటి చెప్పి సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో గద్దర్ విశేష సేవలందించారని పేర్కొన్నారు.గద్దర్ చూపిన మార్గం భావితరాలకు ఆదర్శప్రాయమని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నారు. తెలుగు సాహిత్యం, జానపద కళారంగం, ప్రజా ఉద్యమాల చరిత్రలో గద్దర్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో లాయర్ శర్మ, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్, పాపిశెట్టి రాము, వసుపుల జంగయ్య, గోల్డ్ రాము, కోనపుర వెంకటయ్య, గార్లపాటి శ్రీను, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కళాకారులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాలరిపించిన

డాక్టర్ కేశవులు ముదిరాజ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎన్నికల పర్యవేక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు డా. బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ నల్గొండలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ అన్ని రంగాల్లో వివక్షకు గురైందని పేర్కొన్నారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో జరిగిన అన్యాయాన్ని ఆరంభం నుంచే ప్రశ్నించి, గణాంకాలతో సహా ప్రజలకు, మేధావులకు వివరించిన తొలి వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం నింపి, మేధావులను ఉద్యమ దిశగా నడిపించిన గొప్ప ఆలోచనాపరుడు జయశంకర్ అని అన్నారు. ప్రజా చైతన్యం, ఉద్యమాలు, రాజకీయ ప్రక్రియ ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమవుతుందనే విశ్వాసంతో జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. వ్యక్తిగత జీవితాన్ని పక్కనపెట్టి, వివాహం చేసుకోకుండా తెలంగాణ రాష్ట్ర సాధనకే చివరి శ్వాస వరకు అంకితభావంతో పోరాడిన మహనీయుడు జయశంకర్ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కర్నాటి యాదగిరి, మేకల శివ, బోనగిరి సందీప్, గుంటూరు అశోక్, పాలడుగు శ్రీకాంత్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణకు ముందసు జాగ్రత్తలు తప్పనిసరి: డీఎంహెచ్‌వో డా. సీహెచ్. ధనరాజ్

టోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ఆకస్మిక తనిఖీ -- విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, సీజనల్ వ్యాధులపై అవగాహన




సిద్దిపేట, ఆగస్టు 6(లోకల్ గైడ్): వర్షాకాలంలో ప్రబలే డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. సీహెచ్. ధనరాజ్ సూచించారు.గురువారం సిద్దిపేట రూరల్ మండలం టోర్నాలలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఎపిడెమియాలజిస్ట్, ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ఆర్ఆర్‌టీ), నారాయణరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బందితో కలిసి కళాశాల ఆవరణ, హాస్టల్, తరగతి గదులు, వంటగదిని పరిశీలించి పరిశుభ్రతను నిరంతరం పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఫైలేరియా సిబ్బంది దోమల నివారణ స్ప్రేయింగ్ నిర్వహించగా, వైద్య బృందం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, హీమోగ్లోబిన్ (హెచ్‌బీ) పరీక్షలు నిర్వహించింది. పరీక్షల్లో జ్వరం లక్షణాలతో ఎవరూ గుర్తించబడలేదని అధికారులు తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్‌కు డీఎంహెచ్‌వో పలు సూచనలు చేస్తూ, ఏ విద్యార్థికైనా జ్వరం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, ఎపిడెమియాలజిస్ట్ సోఫాన్, ఎస్‌యూఓ చక్రధర్, హెచ్‌ఈ సరస్వతి, జిల్లా కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్, హెచ్ఎస్ భాస్కర్, ఫైలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ పై గరం అయిన తెలంగాణ జమీయత్ ఉలేమా ఎ హింద్!

మైనార్టీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న సర్కార్ వెంటనే తమ తీరును మార్చుకోవాలి..

మైనారిటీల హామీలు అమలు చేయాలి..ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి..జమియత్ ఉలేమా తెలంగాణ డిమాండ్!



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మైనారిటీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని జమియత్ ఉలేమా ఎ హింద్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షా సయ్యద్ ఎహ్సానుద్దీన్ రషాదీ ఖాస్మీ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దారుల్ ఉలూమ్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటించిన మైనారిటీ సంక్షేమ హామీలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని కోరారు. ఆనాటి హామీలను నెరవేర్చకుండా మైనారిటీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఎద్దేవా చేశారు. మైనారిటీ ఉప ప్రణాళికను అమలు చేసి, మైనారిటీల కోసం ప్రకటించిన రూ.4,000 కోట్ల బడ్జెట్‌ను పారదర్శకంగా వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఇమామ్‌లు, ముఅజ్జిన్‌ల గౌరవ వేతనాలను పెంచి సకాలంలో చెల్లించడంతో పాటు, వక్ఫ్ ఆస్తుల రక్షణకు కఠిన చర్యలు తీసుకుని వక్ఫ్ బోర్డును బలోపేతం చేయాలని కోరారు.ఉర్దూ భాషాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి, ఉర్దూ ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యా సహాయం, కోచింగ్, హాస్టల్ సౌకర్యాలు, రాయితీ రుణాలను పునరుద్ధరించాలని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు పొందలేక ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలన్నీ విడుదల చేసి కళాశాలలకు నిధులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమియత్ ఉలేమా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా మఖ్దూమ్, గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా అక్బర్ ఖాన్, జిల్లా కార్యదర్శి హాఫిజ్ ఫుర్కాన్, ముఫ్తీ రియాజ్, మౌలానా జుబైర్, మౌలానా హుస్సేన్, మౌలానా సామీ, ముఫ్తీ ఉమర్, హాఫిజ్ మతీన్, ముఫ్తీ సోహైబ్, హాఫిజ్ హబీబ్, మౌలానా ఫిరాసత్, ఫైసల్, ముఫ్తీ ఘౌస్, హాఫిజ్ షంషుద్దీన్, ముఫ్తీ కలీమ్, మౌలానా అతా ఉర్ రహ్మాన్, మౌలానా ఫారూక్, జానీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుక



ములుగు జిల్లా ఏటూరునాగారం (లోకల్ గైడ్ )స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం లో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వేడుక నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షత వహించి, మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ అస్తిత్వం కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. అనంతరం చరిత్ర విభాగ అధిపతి వెంకటయ్య మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమ ప్రస్తానాన్ని 1969 నుంచి 2011 వరకు జయశంకర్ సార్ తుది శ్వాస విడిచే వరకు చేసిన ఉద్యమ కృషిని విద్యార్థులకు వివరించారు. జయశంకర్ సార్ రచన వొడవని ముచ్చట అనే రచన యొక్క ప్రాధాన్యతను మరియు దానిలో పేర్కొన్న ప్రముఖ అంశాలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు .అనంతరం నందిని సిద్ధారెడ్డి తెలంగాణ అమరులపై రాసిన పాట లోని రెండు చరణాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్,డి. నవీన్, డాక్టర్, పి.జ్యోతి, కనీస్ ఫాతిమా, సంపత్, జీవవేణి, రమేశ్, శ్రీధర్, రాజశేఖర్ ,భావన, భారతి, భాస్కర్, శ్రీకాంత్ మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఇంచార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా స్వాగతం పలికిన అదనపు కలెక్టర్, అధికారులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 06 : నిజామాబాద్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా భవేష్ మిశ్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 10.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న ఇంచార్జి కలెక్టర్ ను అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ను వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం అధికారులతో సమావేశమై వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. నిజామాబాదు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మెటర్నిటీ సెలవుల పై వెళ్లిన విషయం విదితమే. ఆమె భర్త, పొరుగునే గల నిర్మల్ జిల్లా కలెక్టర్గా ఉన్న భవేష్ మిశ్రా నిజామాబాదు జిల్లా కలెక్టర్ గా అదనపు భాధ్యతలు చేపట్టారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తనయుడు సంచలన ఆరోపణలు




గండిపేట్, ఆగస్టు 6 (లోకల్ గైడ్) : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పై తన తనయుడు సంతోష్ గౌడ్ సంచలన ఆరోపించారు. గురువారం మీడియా తో ఆయన మాట్లాడుతూ.... తాను ప్రేమించిన యువతిని వివాహం చేసుకోవడం తన తండ్రికి ఇష్టం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు కాబోయే భార్య ఇంటిపై తన తండ్రి అనుచరులతో దాడి చేయించి, నన్ను చంపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన బాధపడ్డారు. ఏ క్షణమైన తనను చంపే ప్రమాదం ఉందని, తనకు తన కాబోయే భార్య కుటుంబానికి రక్షణ కల్పించాలని నార్సింగి పోలీసులను కోరారు. బుధవారం నాడు మగవారు, మహిళలు,40 మంది ఒకేసారి మా అత్త (రూపా రెడ్డి) ఇంటి పై తీసుకున్న డబ్బులు తిరిగి చెల్లించాలని ఒకేసారి ఇంటిపై దాడి చేశారు, దీనికి పోలీసులు 100 డైల్ చేసి సమాచారం అందించాను, అయితే వారిపై పోలీసులు కేసు కూడా నమోదు చేయలేదని ఆయన అన్నారు. తాము మీడియా ముందుకు రావడంతో తమ ప్రాణాలకు ముప్పు ఉందని సంతోష్ గౌడ్ తెలిపారు. రూప రెడ్డి మాట్లాడుతూ... తనపై కేసు నమోదు చేసి జైలుకు పంపే ప్రయత్నం జరుగుతోందని ఇదంతా ముందస్తు ప్రణాళికలో భాగమేనా అని ఆమె ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లేదా నార్సింగ్ పోలీసుల నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉందని ఆమె తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలల ఏఐ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

జీఓల అమలు, సమాన వేతనాలు, కొనసాగింపు ఉత్తర్వులు కోరుతూ స్టార్స్ సంఘం విజ్ఞప్తి



లోకల్ గైడ్ ఆమనగల్లు,ఆగస్టు 6: తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ( ఏ హెచ్ ఎస్) విధులు నిర్వహిస్తున్న ఏఐ ఉపాధ్యాయులు, సీఆర్‌టీల (సి ఆర్ టి) సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఎస్ టి ఏ ఆర్ ఎస్-- టి జి ఎస్ ఏ ఐ టి యు) రాష్ట్ర సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు డీటీడీఓ , ఏటీడీఓ లకు సంఘం విజ్ఞాపన సమర్పించింది.సంఘం విడుదల చేసిన ప్రకటనలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆశ్రమ పాఠశాలల్లో ఎన్నో సంవత్సరాలుగా ఏఐ ఉపాధ్యాయులు, సీఆర్‌టీలు విద్యార్థులకు సేవలందిస్తున్నప్పటికీ, ఉద్యోగ భద్రత, వేతనాలు, సేవా నిబంధనల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో 06–2021) ప్రకారం సంబంధిత ఉత్తర్వులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసింది.ప్రస్తుతం ట్రైబల్ వెల్ఫేర్ శాఖలో కొనసాగింపు ఉత్తర్వులు (కంటినేషన్ ఆర్డర్) జారీ చేస్తున్నప్పటికీ, ఏఐ ఉపాధ్యాయులకు సముచిత ప్రయోజనాలు అందడం లేదని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. 2020 పీఆర్‌సీ ప్రకారం సీఆర్‌టీలకు ఎస్ఏ రూ.28,977, ఎస్‌జీటీ రూ.21,255 వరకు వేతనాలు అందుతుండగా, స్వీపర్, కుక్, ఆఫీస్ సబార్డినేట్‌లకు రూ.15,600, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.19,500, ఏఎన్ఎంలకు రూ.22,750 వరకు చెల్లిస్తున్నారని పేర్కొంది.అయితే ఎంఎస్సీ, బీఈడ్, డీఈడ్, టెట్ వంటి అర్హతలు కలిగి విద్యార్థులకు బోధన చేస్తున్న ఏఐ ఉపాధ్యాయులకు కేవలం రూ.12,000 స్థిర వేతనం, చేతికి సుమారు రూ.10,410 మాత్రమే అందుతోందని సంఘం తెలిపింది. ఇది అర్హతలకు, చేస్తున్న సేవలకు ఏమాత్రం తగినది కాదని పేర్కొంది.ఏఐ ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, సేవలను క్రమబద్ధీకరించాలని, కొనసాగింపు ఉత్తర్వులను పారదర్శకంగా అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఆగస్టు 17, 2026లోగా సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్టార్స్ రాష్ట్ర సంఘం హెచ్చరించింది.ఈ విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆశ్రమ పాఠశాలల్లో సేవలందిస్తున్న ఏఐ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. సురేందర్ నాయక్తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి: తెలంగాణ అగ్రికల్చర్ సైంటిస్ట్ అసోసియేషన్



రాజేంద్రనగర్, ఆగస్టు 6 (లోకల్ గైడ్ ): తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని టాసా అధ్యక్షులుకే. పవన్ చంద్రారెడ్డి , ప్రధాన కార్యదర్శి సల్లా సౌజన్యలు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (టాసా) ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టాసా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలైన న్యాయం, సమానత్వం, స్వాభిమానం స్ఫూర్తితో విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న బోధన, పరిశోధన, ఇతర ఉద్యోగుల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని టాసా నాయకులు విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన విద్య, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల బలోపేతానికి నియామకాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు.పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు అందిస్తున్న స్టైపెండ్‌ను కాలానుగుణంగా పెంచి సవరించాలని కోరారు. . వ్యవసాయ విద్య, పరిశోధనల వైపు యువతను మరింతగా ఆకర్షించేందుకు ఇది దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. బోధనా సిబ్బందికి చెల్లించాల్సిన పెండింగ్ ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేయాలని టాసా ప్రతినిధులు డిమాండ్ చేశారు. . ఉద్యోగుల న్యాయమైన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించడం వారి మనోబలాన్ని పెంపొందించడమే కాకుండా విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొంది.ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని విశ్వవిద్యాలయ ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని 65 సంవత్సరాలకు పెంచాలని కూడా టాసా కోరింది. దీనివల్ల అనుభవజ్ఞులైన అధ్యాపకులు, శాస్త్రవేత్తల సేవలను మరింత కాలం వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు నిజమైన నివాళి అంటే విశ్వవిద్యాలయంలో విద్య, పరిశోధన, ఉద్యోగుల సంక్షేమం, విద్యార్థుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేయడమేనని టాసా ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి జయంతి వేడుకలో కలెక్టర్ భవేష్ మిశ్రా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 06 : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ స్వర్గీయ జయ శంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ అందించిన సేవలను కొనియాడారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే ఆశ, శ్వాసగా ఆరు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా అలుపెరుగని కృషి చేస్తూ ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోందని, వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టారని అన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాగా, అంతకుముందు కంటేశ్వర్ చౌరస్తాలో గల ఆచార్య జయశంకర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ, జయంతి వేడుకలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ట్రైనీ కలెక్టర్ సురేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఆర్ఓ గీత, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సందీప్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిణి రజిత, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు తెలంగాణకు శాశ్వత స్ఫూర్తి: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 06 జయ శంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా, తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడిగా చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ సేవలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం భూపాలపల్లి జిల్లాను "జయశంకర్ భూపాలపల్లి జిల్లా"గా నామకరణం చేసిందని, అలాగే ప్రతి సంవత్సరం ఆగస్టు 6న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఆయన జయంతి వేడుకలను నిర్వహించడం ఆయనకు నిజమైన నివాళి అని ఆయన అన్నారు . జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్, జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ విజయలక్ష్మి, జిల్లా అధికారులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్,మున్సిపల్ ఛైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ మరియు ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరు లో ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల సమావేశం



మానకొండూర్ ఆగస్టు 6 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డిఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలమేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎలకపల్లి పావులు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈసమావేశానికి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మానకొండూరు మండలంలోని అన్ని గ్రామాలలో నూతన గ్రామ కమిటీలు, మండల కమిటీ, జెండా గద్దెల నిర్మాణం మరియు సెప్టెంబర్ 9న వరంగల్ లో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రాంచెంద్రం మాదిగ. కోండ్ర శంకర్ మాదిగ రామగిరి సుమన్ మాదిగ కొండ్ర సుధాకర్ మాదిగ కష్కంటి మల్లికార్జున్ మాదిగ ఆరేపల్లి సునంద్ మాదిగ రోడ్డ అంజయ్య మాదిగ ఎలుక పెల్లి మారుతి రాజ్ మాదిగ కుక్క అంజయ్య మాదిగ కొండ్ర సాయి ప్రణీత్ మాదిగ రోడ్డ రాజు మాదిగ ఇరువురాల లక్ష్మీనారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## బూత్ స్థాయిలో బీఆర్ఎస్ పటిష్టం గ్రామస్థాయిలో గులాబీ సైన్యం సన్నద్ధం



అశ్వారావుపేట ఆర్సి / ఆగస్టు06( బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ నాయకత్వం కార్యక్రమాలు చేపట్టింది. ఓటరు జాబితా సంబంధిత కార్యక్రమాల్లో చురుగ్గా పనిచేస్తూ అధిక శాతం పనులు పూర్తి చేసిన నేపథ్యంలో మండలంలోని బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్లకు పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు, మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, యూఎస్ ప్రకాష్, మాజీ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సంక ప్రసాద్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు నారం రాజశేఖర్ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన ఈ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో బీఎల్ఏలను అభినందించి వారి సేవలను గుర్తించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీఎల్ఏల పాత్ర కీలకమని నాయకులు పేర్కొన్నారు.గ్రామస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడంతో పాటు రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేలా కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అశ్వారావుపేట మండలంలో బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాయని నాయకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిశు ఆరోగ్యానికి తల్లిపాలే ఉత్తమ పోషణ..



మంథని, ఆగస్టు 06 ( : పెద్దపల్లి జిల్లా మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తోట పోచయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలు అమూల్యమైన వరమని అన్నారు. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం ద్వారా శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి తల్లి తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలనే అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వ ఆరోగ్య, పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడి టీచర్ చంద్రకళ మాట్లాడుతూ... తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారమని, ఆరు నెలల వరకు ఇతర ఆహారం లేదా నీరు ఇవ్వాల్సిన అవసరం లేదని వివరించారు. అనంతరం ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు వయస్సుకు తగిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు పరిశుభ్రత పాటిస్తూ పిల్లల ఎదుగుదలను ప్రతి నెల అంగన్వాడి కేంద్రంలో పర్యవేక్షించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్ మదనక్క, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. అలాగే పోషకాహారం, తల్లి--శిశు ఆరోగ్య సంరక్షణ, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం



ముత్తారం, : ముత్తారం మండల కేంద్రానికి చెందిన మిన్నాపురం రాధమ్మ, కాల్వ మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం. రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు వారి కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు కోల విజయ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ముత్తారం గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు అమ్ము రవి, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపల్లి సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి కొండల్‌రెడ్డి, తాటిపాముల శంకర్, ముదురుకోళ్ల నగేష్, గుడి రాములు, వెల్మరెడ్డి సంజీవరెడ్డి, అల్లం దేవేందర్‌రెడ్డి, గుడికందుల కుమార్, మిన్నాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జంకిలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



మానకొండూరు ఆగస్టు 6 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి బెజ్జంకి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బీ ఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా, తెలంగాణ సిద్ధాంతకర్తగా చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా పాకాల మహిపాల్ రెడ్డి కొనియాడారు , బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చూపిన సిద్ధాంత మార్గం తెలంగాణ సమాజానికి ఎప్పటికీ ఆదర్శప్రాయామని ఈ సందర్భంగా బీ ఆర్ఎస్ నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాకాలమహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, తిరుపతి, రాజయ్య, శేఖర్ బాబు, బెజ్జంకి ఉప సర్పంచ్ మహేష్, దేవయ్య, రవి, నరేష్ పటేల్, వెంకటేష్, శివ, మహేష్, మల్లికార్జున్ అజయ్ బాల్ రెడ్డి బాబు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ఆశయాలే రాష్ట్ర ప్రగతికి మార్గదర్శి: బీసీ జేఏసీ

### హుజురాబాద్‌లో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన బీసీ జేఏసీ నాయకులు

కరీంనగర్ జిల్లా, ఆతెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన ప్రొఫెసర్ కొత్తపల్లి



జయశంకర్ 92వ జయంతి వేడుకలను హుజురాబాద్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షుడు జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలి దశ ఉద్యమానికి పునాది వేసి, మలిదశ ఉద్యమానికి సిద్ధాంత దిశానిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ఆయన సేవలు తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.జయశంకర్ ప్రతిపాదించిన "నీళ్లు -- నిధులు -- నియామకాలు" అనే ఉద్యమ సిద్ధాంతమే తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రధాన బలంగా నిలిచిందని తెలిపారు. ఆయన ఆశయాల స్ఫూర్తితో వేలాది మంది ఉద్యమంలో పాల్గొనగా, అనేక మంది యువకులు తెలంగాణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని గుర్తుచేశారు.ఎంతో మంది అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా పరిపాలిస్తూ, నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూలే కమిటీ అధ్యక్షుడు చెల్లూరి రఘుచారి, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, జాతీయ బీసీ సంక్షేమ హుజురాబాద్ నియోజకవర్గ మహిళా జనరల్ సెక్రటరీ దేవసాని ప్రియదర్శిని, కొలిపాక క్రాంతికుమార్, సొల్లు శంకర్, తిప్పారపు భువనచంద్ర, ఎస్. సృజన, కాలేశ్వరం సాల్మన్, పోతారపు అశోక్, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## "తుడుందెబ్బ" ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ.

### కుకుడ గ్రామంలో ఆదివాసి జెండా ఆవిష్కరణ -- డప్పు చప్పుళ్ల మధ్య వేడుకలు, ఐక్యతకు పిలుపునిచ్చిన సర్పంచ్ తొర్రెం చిరంజీవి.





బెజ్జూర్, ఆగస్టు 6 : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం కుకుడ గ్రామంలో "తుడుందెబ్బ" ఆదివాసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివాసి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని సంప్రదాయ డప్పు చప్పుళ్ల మధ్య ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన బెజ్జూర్ మండలంలోని సమస్త ఆదివాసి సోదర సోదరీమణులకు సర్పంచ్ తొర్రెం చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జెండాను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ, 1996 ఆగస్టు 6న తుడుందెబ్బ ఆదివాసి హక్కుల ఉద్యమం ప్రారంభమైందని, అదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఆదివాసుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మన హక్కులు, భూములు, అడవులు, భావితరాల భవిష్యత్తు పరిరక్షణ కోసం ఆదివాసులంతా ఐక్యంగా నిలబడి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి చెందిన ఆదివాసి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కలెక్టరేట్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు.




నారాయణపేట జిల్లా -- ప్రతినిధి, 06 తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జీ వితాంతం పోరాడినమహనీయు డు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంక ర్ అని జిల్లా కలెక్టర్ ప్రియాంక అ న్నారు.గురువారం జిల్లా



కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో ఆమెపాల్గొని చిత్రపటా నికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ......తెలంగాణ ఉద్య మానికి ప్రొఫెసర్ జయశంకర్ చే సిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, రచనలు, పరిశోధనలు నేటి తరానికి స్ఫూ ర్తిదాయకమని పేర్కొన్నారు. కా ర్యక్రమంలో ఎస్ డీసీ రాజేందర్ గౌడ్, ఏవో అనిల్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపీఆర్వో రషీద్, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొ న్నారు.

## 56 మంది, ప్రీ-ప్రైమరీ ఇన్స్ స్పెక్ట ర్లకు నాలుగు రోజుల శిక్షణ విజ యవంతంగా ముగింపు.



నారాయణపేట జిల్లా-- ప్రతినిధి, 0) చిన్నారుల సమగ్ర వికాసమే ల క్ష్యం -- శిక్షణలో నేర్చుకున్న అం శాలను క్షేత్రస్థాయిలో సమర్థవం తంగా అమలు చేయాలి.

**------ఏ ఎం ఓ విద్యాసాగర్......**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ --ప్రైమరీ విద్యను మరింత నా ణ్యంగా అమలు చేయాలనే ఉద్దే శ్యంతో 56 మంది ప్రీ-ప్రైమరీ ఇ న్స్ స్పెక్టర్లకు నిర్వహించిన నాలు గు రోజులశిక్షణ కార్యక్రమంగురు వారం విజయవంతంగాముగిసిం ది. నారాయణపేట పట్టణంలోని స్థానిక సాంఘిక సంక్షేమ బాలిక ల కళాశాల వేదికగా ఈ శిక్షణ కా ర్యక్రమాన్ని నిర్వహించారు. శిక్ష ణలో చిన్నారుల మానసిక, శారీ రక, సామాజిక భావోద్వేగ వికా



సానికి అనుగుణమైన బోధనా ప ద్ధతులు,ఆటల ద్వారాఅభ్యాసం కథలు, పాటలు, కార్యాచరణ ఆ ధారిత బోధన, భాషా సంఖ్యా నై పుణ్యాల అభివృద్ధి, తరగతి గది నిర్వహణ, బోధనాభ్యాస సామ గ్రి వినియోగం వంటి అంశాల పై సమగ్రంగా శిక్షణ అందించారు.

### డీ ఆర్పీల సేవలు ప్రశంసనీయం

శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా రిసోర్స్ పర్సన్లు వినోద్,శేఖర్, స్వామి, అ నిత సమర్థవంతంగ నిర్వహించా రు.సిద్ధాంతం తో పాటు ప్రాయోగి క కార్యకలాపాలు,నమూనాబోధ న, గ్రూప్ చర్చలు, బోధనాభ్యాస సామగ్రి తయారీ వంటి అంశాల ద్వారాఇన్స్ స్పెక్టర్ల లో బోధనా నై పుణ్యాలను పెంపొందించారు. ప్రీ -ప్రైమరీ దశ పిల్లలభవిష్యత్తు కు బలమైన పునాది --ఏ ఎం ఓ విద్యాసాగర్ శిక్షణ ముగింపు కా ర్యక్రమంలో అకాడమిక్ మానిట రింగ్ ఆఫీసర్ (ఏ ఎం ఓ) విద్యా సాగర్ పాల్గొని మాట్లాడుతూ.. "ప్రీ-ప్రై మరీ దశలో అందించే వి ద్యే పిల్లల జీవితానికి బలమైన పునాది.ఈ వయస్సులో పిల్లల్లో అభ్యా సంపై ఆసక్తిని పెంపొందిం చడం, ఆనందదాయకమైన అ భ్యాసవా తావరణాన్ని కల్పించ డం ప్రతి ఇన్స్ స్పెక్టర్ ల బాధ్యత శిక్షణలో నేర్చుకున్న వినూత్న బో ధనా పద్ధతులను ప్రతి తరగతి గదిలో అమలు చేసి,ప్రతిచిన్నారి ఆనందంగా నేర్చుకునేలా కృషి చే యాలి.ప్రేమ,ఓర్పు,అంకితభావం తో పనిచేసే ఇన్స్ స్పెక్టర్ లే సమా జానికి ఉత్తమ పౌరులను తీర్చిది ద్దగలరు" అని పేర్కొన్నారు.అలా గే ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ విద్య కు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి పాఠశాలలోనాణ్య మైన ప్రీ-ప్రైమరీ విద్యను అందిం చాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో డీఆర్పీలు,సంబంధిత అ ధికారులు, శిక్షణ బృందం సభ్య లు మరియు జిల్లాలోని 56 మం ది ప్రీ-ప్రైమరీ ఇన్స్ స్పెక్టర్ లు పా ల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ కు ఘన నివాళి



గండిపేట్, ఆగస్టు 6 (లోకల్ గైడ్): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పోలీస్ అకాడమీ లో ఆయన చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు జి కవిత, ఎన్ వెంకటేశ్వర్లు, కే ఆర్ కే ప్రసాద్ లు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన అందించిన సిద్ధాంతపరమైన మార్గదర్శకత్వంలో, అంకితభావం, ఉద్యమ స్ఫూర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో తెలంగాణ ఉద్యమకారులు క్రమబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతులు ఉద్యమాన్ని కొనసాగించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించాలని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఏడి లు వేమ శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, నరహరి, అడ్మినిస్ట్రేటివ్ అధికారిని యాదమ్మ డీఎస్పీలు సతీష్, భాస్కర్, తోట శ్రీనివాసులు, జగదీష్, తిరుపతి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సోమశేఖర్ ఇతర అధికారులు తదితరులు జయశంకర్కు ఘన నివాళులర్పించారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష. శివరాంపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



రాజేంద్రనగర్ ఆగస్టు 6, (లోకల్ గైడ్): తల్లిపాలు శిశువుకు అమృతం లాంటివని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పి జీవన్దాస్ డి రమేష్ లు అన్నారు. గురువారం శివరాం పల్లిలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు బాలింతలు గర్భిణులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం అందరూ తీసుకోవాలని సూచించారు. పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్య వంతమైన పౌరులుగా ఎదుగుతారన్నారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు ఎం జ్యోతి, జయ శ్రీలు మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపే తల్లి ( ముర్రుపాలు) పట్టించాలని, ముర్రుపాలలో ఉన్న పోషకాలు, రోగనిరోధక శక్తి శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. పాకెట్ పాలను ఆశ్రయించకుండా తల్లిపాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శిశువు పుట్టినప్పటి నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు అందించాలని, దీంతో పిల్లల శారీరక, మానసిక వికాసం మెరుగుపడటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ని తెలిపారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని వైద్యాధికారులు గోరే తెలిపారు. ప్రతి గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల సహాయకురాళ్లు సుశీల, సంగీత, బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## కొత్తూరులో వైభవంగా ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు

పూజలు చేసి ఊరేగింపును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ గూడెం సుదర్శన్ గౌడ్డప్పు

మోతలతో మారుమోగిన కొత్తూర్ పట్టణం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అంజనేయులు గౌడ్ చిందులు



కొత్తూర్ ఆగస్టు 06 (లోకల్ గైడ్)డప్పు మోతలతో కొత్తూరు పట్టణంలో తొట్టెల బండి ఊరేగింపు వైభవంగా అత్యంత వైభవంగా కొనసాగింది. కొత్తూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాంగుగూడెం సుదర్శన్ గౌడ్ హాజరై ప్రారంభించారు.ఇందూరి శ్రీనివాస్ ఇంటి నుంచి పోచమ్మ గుడి వరకు తొట్టెల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ఎవరు కూడా మరువకూడదు అన్నారు. గ్రామదేవతల ఆశీర్వాదంతోనే గ్రామాలు సుఖసంతోషాలు,పాడి పంటలతో బాగుంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,అంజనేయులు గౌడ్,తుప్పర రమేష్,చిలకమర్రి నరసింహ,యువ నాయకుడు నవీన్ చారి,నాయకులు జగన్ గౌడ్,నరసింహ గౌడ్,కొంద రెడ్డి సుమన్,ఇందూరి శ్రీకాంత్,వెంకటేష్ గౌడ్,చికెన్ రవి,చందు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

తెలంగాణ ఉద్యమానికి దారిదీపం జయశంకర్ సార్ అని కొనియాడిన బీఆర్ఎస్ నేతలు



కుత్బుల్లాపూర్, ఆగస్టు 6 (లోకల్ గైడ్ ప్రతినిధి ):తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాంతం ఉద్యమించిన గొప్ప సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమ దారిదీపం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ (ప్రొఫెసర్ జయశంకర్) జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు.డివిజన్ పరిధిలోని జయశంకర్ సార్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నాన్ని ప్రజల్లో బలంగా నాటిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన పునాది వేసిన జయశంకర్ సార్ తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు. ఉద్యమ భావజాల వ్యాప్తికి, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుడిమెట్ల సోమేష్ యాదవ్, కిషోర్ చారి, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు జాలిగాం రాకేష్, యాదగిరి, స్వామి, నసీర్, దుర్గారెడ్డి, కళ్ళం శ్రీనివాస్, ఆంజనేయులు, జయం చారి, శేషు, రమణారెడ్డి, మధుకర్ రెడ్డి, వెంకటేష్, కొత్త నర్సింహారెడ్డి, ఉమేష్, వెంకట్ రెడ్డి, బాలయ్య, డీజే రమేష్, గంగాధర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి: మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్




సిద్దిపేట, ఆగస్టు 6(లోకల్ గైడ్): తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.అనంతరం జయశంకర్ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్కు ఘనంగా నివాళు లర్పించారు.

## జోగులాంబ గద్వాల పోలీస్

సాంకేతికతే సమర్థ పోలీసింగ్‌కు బలమైన ఆయుధం.. ప్రతి పోలీసు అధికారి అందిపుచ్చుకోవాలి: డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్.,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ఆగస్టు 06వార్షిక తనిఖీల్లో భాగంగా శాంతినగర్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో సమగ్ర తనిఖీ రికార్డులు, దర్యాప్తు ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక సమీక్ష.. సిబ్బందితో ముఖాముఖి సమావేశం ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తోందని జోగులాంబ జోన్ డీఐజీ శ్రీ ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్., గారు అన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకుంటూ ప్రజా సేవలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం డీఐజీ శాంతినగర్ సర్కిల్ కార్యాలయం మరియు శాంతినగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ సమక్షంలో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటారు.ముందుగా శాంతినగర్ పోలీస్ స్టేషన్‌లో ఆవరణ పరిశుభ్రత, స్టేషన్ రికార్డులు, సిబ్బంది బ్యారక్స్, కిట్ ఆర్టికల్స్, స్వాధీనం చేసుకున్న వాహనాలు, కేసు ఆస్తుల నిర్వహణ, రిసెప్షన్ విధానం, బీట్ వ్యవస్థ, రౌడీ, హిస్టరీ షీటర్ల పర్యవేక్షణను పరిశీలించారు. ప్రతి ఫిర్యాదును వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి పగలు, రాత్రి బీట్‌లను మరింత సమర్థంగా నిర్వహించాలని, పోర్టబుల్ ఫింగర్‌ప్రింట్ పరికరాలు, సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తృతం చేసి నేరాల నియంత్రణను బలోపేతం చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు తమ పరిధిలోని గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సీసీటీఎన్ఎస్-2.0, ఈ-సాక్ష్య, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, టెక్‌డాటం, దర్పణ్, సీడీఆర్, బాడీ వోర్న్ కెమెరాలు, డ్రోన్ టెక్నాలజీ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలపై ప్రతి పోలీసు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను సమర్థంగా వినియోగిస్తే నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజా సేవలు మరింత వేగవంతం అవుతాయని స్టేషన్ రికార్డుల్లో పెండింగ్ లేకుండా నిర్వహించాలని, వర్టికల్ వారీగా బాధ్యతలు అప్పగించాలని, విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ వాహనాల తనిఖీలు, డయల్-112 కాల్స్‌కు తక్షణ స్పందన, బ్లూ కోల్ట్స్ పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణపై పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అనంతరం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన డీఐజీ వారి విద్యార్హతలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందరూ ఒక కుటుంబ సభ్యుల్లా ఐకమత్యంతో పనిచేయాలని, ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా ప్రవర్తించాలని వ్యక్తిగత జీవితం, విధి నిర్వహణ మధ్య సమతుల్యత పాటిస్తూ పోలీస్ యూనిఫామ్‌కు ఉన్న గౌరవాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.అనంతరం శాంతినగర్ సర్కిల్ కార్యాలయంలో కేసుల పర్యవేక్షణ విధానం, పరిపాలనా వ్యవస్థ, కార్యాలయ రికార్డులు, పెండింగ్ అంశాలు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరిచేలా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ప్రతి కేసు పురోగతిని నిరంతరం సమీక్షించాలని అధికారులకు సూచించారు.శాంతినగర్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, పరిపాలనా వ్యవస్థ, సాంకేతిక వనరుల వినియోగం, సిబ్బంది పనితీరుపై డీఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్, శాంతినగర్ సి.ఐ. శంకర్, ఎస్.ఐ. నాగశేఖర్ రెడ్డి, శాంతినగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు తరగతి గదిలో విద్యార్థి మృతి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి టి ఆర్ ఎస్



నారాయణపేట ఆగస్టు 6: నారాయణపేట మండలంఎక్లాస్‌పూర్ ప్రభుత్వ పాఠ శాలలో మూడో తరగతి విద్యార్థి పిచ్చుకుంట్ల రంజిత్ కుమార్ పాము కాటేయడంతో మృతి చెందాడు.దాంతో విద్యార్థు లు భయాందోళనకు గుర య్యారు.పాఠశాల చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడం వాటిని తొలగించక పోవ డంతో విష పురుగులు పాఠశాలలో యదేచ్ఛగా సంచరిస్తున్నాయి.విద్యార్థి మృతితో ఆకుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.ఈ సంఘటనకు పూర్తిగా అధికారులే బాధ్యత వహిం చాలని తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివా స్ డిమాండ్ చేశారు. పిచ్చ కుంట్ల రంజిత్ కుమార్ అనే మూడో తరగతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో పాము కాటుకు గురై మృతి చెందడం అత్యంత విషాదకరమని అన్నారు. ఇది ప్రభుత్వం, విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని విద్యాశాఖను నిర్వహిస్తున్న సి ఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.పేద కుటుంబానికి చెందిన అమాయక బాలు డు చదువుకోవాలనే ఆశతో పాఠశాలకు వెళ్లి తిరిగి శవం గా ఇంటికి రావడం ప్రతి ఒక్కరినీ కలిచివేస్తోం దన్నారు. పాఠశాల ప్రాంగ ణాన్ని పరిశుభ్రంగా ఉంచ కుండా, విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహించిన అధికారులపైవెంటనే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన బాలుడి కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, అలాగే కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వ సహాయం అందిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## నిరుపేదల మహిళలకు వారం కల్యాణలక్ష్మి పథకం మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస



నారాయణపేట ఆగస్టు 6: కళ్యాణ లక్ష్మి పథకం నిరు పేదల మహిళ లకు వరమ ని మక్తల్ మున్సిపల్ చైర్మన్ వాకిటి మానస అన్నారు, మక్తల్ పట్టణం లోని ఎంపీ డీఓ కార్యాలయంలో పట్ట ణానికి చెందిన లబ్ధిదారుల కు మంజూరైనా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను గురువారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ వాకిటి మానస హనుమం తు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ,నియోజకవర్గంలోని పేద, మధ్యతరగతి కుటుం బాల ఆడబిడ్డల వివాహాల కు అండగా నిలుస్తూ ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా రాష్ట్ర మంత్రి డా. వాకిటి శ్రీహరి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపా రు. ప్రతి మూడు నెలలకు ఒకసారి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నా రు.అలాగే మంత్రి మక్తల్‌లో లేకపోయినా ఎట్టి పరిస్థి తుల్లోనూ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఆగకూ డదు. మీరు వెళ్లి లబ్ధిదా రులకు చెక్కులు అందజే యండి” అని ఆదేశించడం తమకు ఎంతో గర్వకార ణమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ సతీష్ కుమార్ , మాజీ జడ్పీటీసీ జి. లక్ష్మారెడ్డి , ఏఎంసీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివా స్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు కట్టా సురేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యు లు, ఏఎంసీ డైరెక్టర్లు, రెవె న్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొపెసర్ జయశంకర్ వేడుకలు



నారాయణ పేట ఆగష్టు 6 :మాగనూరు మండల తహ సీల్దార్ కార్యాలయం ఆవ రణలో తహసీల్దార్ అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో ప్రొపెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రొపెసర్ జయ శంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీనివాస్,ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, నాయకులు వాకిటి శ్రీనివాస్, అశోక్ గౌడ్, వీరేష్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే టీవీయూవీ లక్ష్యం

### దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రదానం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), ఆగస్టు 6:తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయూవీ) దశాబ్ది ఉత్సవాల సందర్భంగా అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆడిటోరియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ విద్యాసంస్థలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డులను అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా టీవీయూవీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డా. నిజ్జన రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆవిర్భావం, గత పదేళ్లుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉద్యమాలు, సేవా కార్యక్రమాలను వివరించారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి వారిని మరింత ఉన్నత శిఖరాలకు చేరేలా ప్రోత్సహించడమే అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ముఖ్య అతిథి డా. కవిత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే విజయం తప్పకుండా సాధించగలరని అన్నారు. ముఖ్యంగా మహిళా విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. టీవీయూవీ దశాబ్ద కాలం పూర్తి చేసుకోవడం అభినందనీయమని, అవార్డులు అందుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత విద్యలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.డీఐఓ రవికుమార్ మాట్లాడుతూ చదువులో కష్టపడితే విజయం సొంతమవుతుందని పేర్కొన్నారు. టీవీయూవీ ఆధ్వర్యంలో అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డులు అందుకుంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ టీవీయూవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డుల కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా అడ్వకేట్ ఆశ నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో టీవీయూవీ నాయకులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఈ వేదిక నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు కష్టపడి చదివి నీట్, జేఈఈ మెయిన్స్, ఈఏపీసెట్ వంటి జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు.టీవీయూవీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామవత్ లాల్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఏర్పాటై నేటితో పది సంవత్సరాలు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం అకాడమిక్ ఎక్సెలెన్స్ అవార్డులను నిర్వహించి విద్యార్థుల ప్రతిభను గుర్తించి సన్మానిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. టీవీయూవీ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని డిసెంబర్ నెలలో ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హభా అధ్యక్షులు విశ్వతేజస్ నవీన్, కావ్య, టీవీయూవీ జిల్లా అధ్యక్షులు రాంపూర్ అజయ్, నగర అధ్యక్షులు సుభాష్, వేణు, నిశ్వంత్, బన్ని, జస్వంత్, పండు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల సర్కిల్ 15 పరిధిలోని బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం



ఇబ్రహీంపట్నం ఆగష్టు 6( లోకల్ గైడ్) ఆదిభట్ల సర్కిల్--15 పరిధిలోని రాగన్నగూడ కార్యాలయంలో ఆషాఢ మాసం, శ్రావణ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ, ఆదిభట్ల సర్కిల్--15 పరిధిలోని అన్ని గ్రామాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సానిటేషన్, వీధి దీపాల నిర్వహణ, రోడ్ల శుభ్రత, తాగునీటి సరఫరా, రహదారులపై ఉన్న గుంతల మరమ్మతులు, డ్రైనేజీల శుభ్రత తదితర పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.అలాగే అన్ని గ్రామాల్లోని దేవాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని సానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా ఎక్కడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎస్. శ్రీనివాసులు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ శానిటేషన్ స్వర్ణకుమార్ , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భిక్షపతి ,శానిటేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ యోగేందర్ , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధిక , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ , సానిటేషన్ సూపర్వైజర్లు, ఎస్ఎఫ్ఏలు, ఎలక్ట్రిషియన్లు, వాటర్‌మ్యాన్‌లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాపై సమరం .. . అత్యవసర వైద్య సేవల కోసం రాజీలేని పోరాటం..

నిరహార దీక్షకు పూనుకున్న

షాద్ నగర్ జిల్లా సాధన సమితి నాయకులు

లోకల్ గైడ్ న్యూస్ 06 కొందుర్గ్..కొందుర్గ్ మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజా ప్రభుత్వం ప్రకట్టించినన్ని సేవలు అక్కడ ఏమాత్రం లేవు అక్కడి ఎలాంటి రోగులు వెళ్లిన ఒకే రకమైన సమాధానం ఒకే రకమైన. మందులు ఒళ్ళు నొప్పుల మాత్రలు ప్రారసిటమూల్ తప్ప మరేమీ ప్రజలు ఇవ్వరు ఎంత రోగం తో ఉన్నా సూది మందు జాడనే లేదు రోగులకు ప్రత్యేకమైన డాక్టరుతో పరిశీలన రోగ నిర్ధారణ పరీక్షలు పరిచయం చేయరుస్వయాన ఒకానొక నియోజక వర్గం పెద్ద ప్రజా ప్రతినిధి అనుకొని సందర్భంలో ఆసుపత్రి పరిశీలన చేస్తే ఆసుపత్రిలో అసలు డాక్టర్ లు లేరు ఉన్నా వారు. సమయం వేళను పాటించరు అత్యవసర పరిస్థితుల్లో అర్ధరాత్రి రోజుకు వస్తే ఆసుపత్రి తలుపులు మూసి కారు చీకటితో రోగులను ఇంత రాత్రి ఎందుకు వచ్చారు ఇక్కడ ఎవ్వరూ లేరు డాక్టర్స్ అసలే లేరు మీరు షాద్ నగర్. ఆసుపత్రికి వెళ్లండి అని సమాధానం ఇస్తారు...ఇంతటి దుర్భర పరిస్థితులకు కారణం ఎవరు అసలు పేద ప్రజలు ఉచిత విద్య గానీ వైద్యం కానీ వారి.హక్కు ఇలాంటి భయంకర పరిస్థితి స్థితిని చూసి చలించిన ఓ పోరాట. సంఘం ఎన్నో సార్లు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తెలిపిన పలితం లేఖ పోయింది ఉమ్మడి మండలంలో ఎనభై వేల పైచిలుకు జనాభా ఉన్న ప్రజా వైద్యాన్నికి ప్రాధాన్యత ఎందుకు ఇవ్వరు ఆ చివరి గాలెగూడెం నుండి ఈ చివరి రేగడి చిల్కమర్రి వరకు అంత గ్రామీణ ప్రాంత పేద ప్రజలే మరి నిరక్ష్యారాకులు కూడాను అత్యవసర పరిస్థితుల్లో అర్ధరాత్రి వేళ వైద్యసేవలు అందక ప్రైవేటు ఆసుపత్రిలో చిన్న రోగానికి సైతం వేలలో మరి ముదిరితో లక్ష్యాల్లో భూమి బంగారం ఆసుపత్రి బిల్లుల కోసం ఆస్తులను అమ్ముకుంటున్నారు ...ప్రభుత్వం ఇప్పటికైన తగిన జాగ్రత్తలు చర్యలు చేపట్టి ఈప్రాంతంలో ఓ పేద వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని పేద ప్రజల ప్రాణాలకు విలువ నిచ్చి వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారువారు నేరుగా నేడు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వకి కనువిప్పు కలిగేలా వినూత్న కార్యక్రమం చేపట్టారు..కొందుర్గ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు, తగినంత మంది సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ షాద్‌నగర్ జిల్లా సాధన సమితి నాయకులు కొందుర్గ్ తహసీల్దార్ కార్యాలయం ముందు ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే స్పందించి కొందుర్గ్ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలని లేని పక్ష్యమలో ప్రభుత్వంపై ప్రజా వైద్య సేవల కోసం రాజీలేని పోరాటం చేస్తామని అందుకు గాను ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసి ఊరూవాడ ఏకం చేసి కొందుర్గ్ నుండి కొంగర కలాన్ వరకు పాథ యాత్ర చేపడతామని ప్రకటించారు అనంతరం వారికి ఈసరి మల్లేష్ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేశారు అనంతరం వారు మండలతహసిల్దార్.అజమ్ అలీకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు ఈనిరహార దీక్షకు ఉమ్మడి మండల మండలాల నాయకులు సంఘీభావం తెలిపారు వారిలో మాజీ జడ్పీటీసీ తనయుడు ఎదిర రామకృష్ణ జిల్లేడు చౌదరి గూడెం మండల మాజీ సర్పంచుల సంఘం నాయకులు బాబు రావు యువజన సంఘం నాయకులు పెరుమాళ్ చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కార్యదర్శి బుద్ధుల జంగయ్య తాండ్ర ప్రవీణ్ కుమార్ లు సంఘీభావం తెలిపారుఈకార్యక్రమంలో

షాద్ నగర్ జిల్లా సాధన సమితి నాయకులు ఎమ్మే సంతోష్ దర్గా వెంకటేష్ బహుజన హక్కుల నాయకులు మేధికేరి రాధాకృష్ణ విద్యా సాగర్ కషా యాదయ్య నిర్వహించారు..

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\